సంపుటం 11 సంచిక 212

రిజిస్టర్ నెం 46 స్థాపితం 1926

గోలకొండపత్రిక

26-6-59 హైదరాబాదు సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి ఎం. ఏ. 4 పేజీలు

గురువారం 7 నయాపైసలు

26-6-58

100880

ఫ్రాన్సు తొలి అణు బాంబు

అక్టోబర్‌లో ప్రేల్చబడగలదట

ప్యారిస్, జూన్ 25

ఫ్రాన్సు త్వరలో తన మొదటి అణుబాంబును ప్రేల్చి చూడగలదు. బహుశః అక్టోబర్‌లో ఈపాటవ పరీక్షజరుగుతుంది. ఈ బాంబు ప్లాటోనియం తో తయారు చేయబడినదట. దక్షిణ ఫ్రాన్సులోని మార్కోల్‌లో ప్లాటోనియం ఉత్పత్తి జరుగుచున్నది.

రాష్ట్రంలో సినిమాహాళ్ళసంఖ్య చెప్పగల్గిన కమ్యూనిస్టు ఎం.ఎల్.ఏ.

హైద్రాబాద్, జూన్ 25

నేడు రాష్ట్ర శాసనసభలో కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ పి. వెంకటేశ్వర్లు రాష్ట్రంలో ఎన్ని సినిమాహాళ్లుఉన్నాయో చెప్పవలసిందిగా ప్రశ్నించేసరికి సభవారంతా గొల్లున నవ్వారు. అర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇతమిత్థమయిన సంఖ్య తెలియదనీ తగినన్ని ఉన్నాయని అన్నారు. దానిపై శ్రీ వెంకటేశ్వర్లు సభనంతా ఒక్కసారి కలయజూసి "నేను చెబుతానువినండి. తెలంగాణాలో 117 సినిమాహాళ్ళు. 26 టూరింగ్ టాకీలు; ఆంధ్రలో 116 సినిమాహాళ్ళు, 87 టూరింగ్ టాకీలు ఉన్నాయి" అని చెప్పారు. సినిమాలను గురించిన ఇంతసమాచారం సభ్యునికితెలిసిఉన్నందుకు మంత్రిఅభినందించారు. ఎ.ఎన్.ఎస్

ప్రణాళిక విజయానికై ప్రభుత్వానికి కార్మికుల భూరివిరాళాలు

బిల్లును ముందుగా ప్రాంతీయ సంఘానికి నివేదించాలా?

నేటి శాసనసభా సమావేశంముందుకుఅడ్వొకేట్ జనరల్‌ను పిలవాలని స్పీకర్ ఉత్తర్వు

హైద్రాబాద్, జూన్ 25

మద్రాసు రెవిన్యూ ఎంక్వయిరీస్ (ఆంధ్రప్రదేశ్‌కు విస్తరణ మరియు సవరణ) బిల్లును రాష్ట్ర శాసనసభలో ప్రతిపాదించేముందు తెలంగాణ ప్రాంతీయ సంఘానికి నివేదించాలా లేదా అనే అంశంపై అభిప్రాయమివ్వడానికి రేపు అడ్వకేటు జనరల్‌ను శాసన సభకు ఆహ్వానించవలసినదని స్పీకర్ శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నేడు రాష్ట్ర శాసన సభలో ప్రభుత్వాన్ని కోరారు.

రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు నేడు ఈ బిల్లును ప్రతిపాదించగోరినప్పుడు శ్రీ కె.ఎల్. నరసింహారావు (పి.డి.ఎఫ్.) తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఫలితంగా యిది జరిగింది.

ఈ బిల్లు అంశాలు ప్రాంతీయ సమితి నివేదించాలని ప్రభుత్వపక్షం వారు వాదించినప్పుడు అవసరంలేదని ఆయనన్నారు. ఈ ప్రాంతంపై చాలా ఎక్కువ ప్రభావాన్ని వేసేబిల్లుల్ని మాత్రమే ప్రాంతీయ సంఘానికి నివేదించ వలసి ఉంటుందన్నారు.

ఆ సమయంలో సభకు అధ్యక్షత వహించిన శ్రీ విజయ భాస్కరరెడ్డి (కాం) రెవిన్యూమంత్రి అభిప్రాయమును తీర్పుగా ప్రకటించారు.

శ్రీ బి శేషగిరిరావు (కాం) మరో పాయింట్ ఆఫ్ ఆర్డర్ నుతన్నుతూ ప్రాంతీయ సంఘ నియమావళిలోని 13(3)-ఎ సెక్షన్ ప్రకారం ప్రభుత్వానికి సభ్యులకు మధ్య వివాదం తలెత్తితే ఆ అంశాన్ని గవర్నర్ తీర్పుకు నివేదించ వలసి ఉంటుందనీ సభాధ్యక్షుడు దీనిని నిర్ణయించరాదనీ అన్నారు.

ఈ దశలో అధ్యక్షపీఠాన్ని ఆలంకరించిన స్పీకర్ శ్రీ కాళేశ్వరరావు తమ అభిప్రాయంలో ఈ బిల్లును ప్రాంతీయ సంఘానికి నివేదించ వలసిన అవసరంలేదన్నారు. అవసరమని తనకు తోచినప్పుడు మినహా కేవలం వివాదం ఉన్నదనే కారణంగా తాను ఈ అంశాన్ని గవర్నర్‌కు నివేదించనన్నారు. "వాహనాన్ని వదులుతోను" అని ఆయనన్నారు.

శ్రీ కావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) ఈబిల్లు పూర్తిగా తెలంగాణ ప్రాంతానికి వర్తిస్తుందన్నారు.

ఈబిల్లు అంశాలుప్రాంతీయ కమిటీ అధికారానికి లోబడిన అంశాల క్రింకి రావని తనకు వచ్చు తెప్పు వలపించిగా స్పీకర్ రెవెన్యూ మంత్రిని తనఅభిప్రాయాన్ని వ్యక్తంచేయడానికి అడ్వొకేట్ - జనరల్‌ను ఆహ్వానించ వచ్చునని మంత్రి సూచించారు.

స్పీకర్, ఈ అభిప్రాయంతో ఏకీభవించి రేపు ఉదయం 9-30కు అడ్వొకేట్ జనరల్ అభిప్రాయాన్ని సభ వింటుందని పేర్కొన్నారు

ఈ సవరణబిల్లు ప్రస్తుతం ఆంధ్రలో ఉన్న రెవిన్యూఎంక్వయిరీస్ చట్టాన్ని తెలంగాణ ప్రాంతానికి విస్తరింపజేయగోరుతున్నది. రాష్ట్రమంతటా ఏకీకరణ సాధనకు ఈచర్య ఉద్దేశించబడింది.

అంతకుముందొకసారి ఈబిల్లులను శాసనసభలో ప్రవేశ పెట్టేముందు, ప్రాంతీయ సంఘానికి నివేదించడం అవసరమని శ్రీ మల్లెపూడి రాజేశ్వరరావు (కా-ఆంధ్ర) తెచ్చిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌ను స్పీకర్ తోసివేశారు.

రష్యాకు రెండు బహుమతులు

అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో

బ్రుస్సెల్స్, జూన్ 25

ఈ మధ్య బ్రుస్సెల్ ప్రపంచ ప్రదర్శనంలో జరిగిన అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో "డెవిలిస్ ఇన్ స్వెన్ సన్" అనే చెకోస్లావాక్ చిత్రానికి గ్రాండ్ ప్రిక్స్ బహుమతి వచ్చింది.

ఈ ఉత్సవంలో ప్రదర్శించబడిన రెండు సోవియట్ చిత్రాలకూ బహుమతులు లభించాయి. వీటిలో "నేనుంటున్న ఇల్లు" అనే చిత్రానికి ఉత్తమనిర్మాణానికి "గ్రాన్ ప్రి" ప్రభుత్వంగా ప్రవహిస్తూంది" అనే చానికి ఉత్తమ కలర్ ఫొటోగ్రఫీకి బహుమతులు లభించాయి.

"నేనుంటున్నఇల్లు" అనే చిత్రానికి, ఈ ప్రదర్శనంలోని మిత్రరాజ్య సమితిశాఖ కమిషనర్ జనరల్ బహుమతికూడా లభించింది. (టాస్)

ఇమీనాగీ ఉరితీత

అక్రమమని పి.ఎస్.పి.సభలో ప్రసంగాలు

నాగపూర్, జూన్ 25

గతరాత్రి యిక్కడ ప్రజాసోషలిస్టుపార్టీ ఏర్పాటుచేసిన బహిరంగ సభ హంగరీ మాజీ ప్రధాని ఇమ్రీ నాగీని ఉరితీసినందుకు తీవ్రనిరసనను తెలియజేసింది.

ఆచార్య స్వాతంత్ర్యం. న్యాయం స్వేచ్ఛల్ని కూనిచేయడమేనని సభాధ్యక్షుడన్నారు. మాజీ మంత్రి శ్రీ ఆర్. కె. పాటిల్ ప్రసంగిస్తూ హంగరీ ప్రజోద్యమం అణచబడిందనీ. వారి నాయకుల్ని ఈవిధంగా అంతమొందించడం అక్రమమనీ పేర్కొన్నారు.

మద్రాస్ ఎస్టేట్లు చట్టం

సెక్షన్ 40 (1) నిబంధనలకు సవరణల ఆమోదం

హైద్రాబాద్, జూన్ 25

1948 సంవత్సరపు మద్రాస్ ఎస్టేట్లు చట్టపు సెక్షన్ 40 (1) క్రింద జారీ చేయబడిన నిబంధనలకు ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ రెవెన్యూ మంత్రి శ్రీ కళా వెంకటరావు ప్రతిపాదించిన సవరణల నిన్న ఆమోదించినది.

1958 సంవత్సరపు మద్రాస్ వినోదముల పన్ను బిల్లు పరిశీలనను రాష్ట్ర శాసనసభ ప్రారంభించినది. దీనినిఆర్థిక మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిప్రతిపాదించారు.

బోధన్ వర్కర్లచే 25 వేలు, ప్రాగాటూల్సువారిచేరు.1116

ముఖ్యమంత్రికృతజ్ఞతాప్రశంస

హన్మంతరావు కమిటినివేదిక ప్రస్తుతం మంత్రివర్గపు తుదిపరిశీలనలోఉందని ప్రకటన

హైద్రాబాద్, జూన్ 25

ద్వితీయ పంచవర్ష ప్రణాళికా విజయాన్ని ఉద్దేశిస్తూ యీవేళ ప్రాగాటూల్స్ కార్మికులు వెయ్యిన్నూటపదహార్ల విరాళాన్ని చెక్కురూపంలో ముఖ్యమంత్రి శ్రీ నీలంసంజీవరెడ్డికి అందజేశారు. బోధన్ పంచదారఫ్యాక్టరీకార్మికులు కూడా 25 వేల రూపాయల విరాళాన్ని ప్రణాళిక నిమిత్తం సమర్పించారు. ఇందుకు కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి కార్మికులు తాము కష్టాలనుభవిస్తూ కూడా జాతీయవికాసానికై చూపుతున్న శ్రద్ధాసక్తుల నభినందించారు.

ఈవేళ ప్రాగాటూల్స్ కార్పొరేషన్ ఆవరణలో వర్కర్ల పరస్పర సహాయనిధి స్కీమునకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం జరిపిన సందర్భంగా ప్రాగాటూల్సు వర్కర్లు రు. 1116 విరాళపుచెక్కును యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎస్.బి. గిరి హర్షధ్వనుల మధ్య ముఖ్యమంత్రికి అందజేశారు. కృతజ్ఞతలు తెలుపుతూ ముఖ్యమంత్రి బోధన్‌వర్కర్లు కూడా ఇలాగా రు.25 వేలు విరాళమిచ్చినట్లు ప్రకటించారు

ప్రభుత్వం ఎల్లప్పుడూ కార్మికుల స్థితిగతులపట్ల సానుభూతితోనే ఆలోచిస్తుంటుందనీ, రాష్ట్రస్థాయిలో జాతిస్థాయిలో కార్మికులు తమ ఆహార, వస్త్ర, నివాస సౌకర్యాలకై ప్రభుత్వాన్ని విశ్వసించి వ్యవహరించవచ్చునని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి పేర్కొంటూ కార్మికుల జీతనాతాలకు చెందిన హనుమంతరావు కమిటి నివేదిక త్వరలోనే ప్రకటింపబడుతుందనీ, ప్రస్తుతం అది మంత్రివర్గ పరిశీలనలో ఉందనీ, వివిధశాఖల పరిశీలనలన్నీ ముగిశాయనీ ప్రకటించారు. కార్మికులు తాము యిబ్బందులలో ఉంటూ కూడా చూపుతున్న సహకారము, త్యాగభావాల నాయనకన్న అధికోత్పత్తి అవసరమని చెప్పారు. ఆంధ్ర రాష్ట్రం 19 కోట్ల బడ్జెటుతో ప్రారంభమైంది. ఇప్పుడది 65 కోట్లకు పెరిగింది. ప్రజాశ్రేయస్కరం కోసం 75 కోట్లు కావాలి. సమాజాభ్యుదయానికై ప్రభుత్వకృషి ఫలించేందుకు ఓపికతో వేచి ఉండాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం కార్మిక ప్రగతికే పనిచేస్తున్నదనీ అందులో ఏమీ సందేహాలు పెట్టుకోవద్దనీ ఆయన కోరారు.

ప్రాగాటూల్సు జనరల్ మేనేజర్ శ్రీ లాహిరీ కూడా ప్రసంగించారు. (ఎ.ఎన్ ఎస్)

ఇద్దరు ఇజ్రాయిల్ మంత్రుల రాజీనామా

జరుసలెమ్, జూన్ 25

యూనిపైడ్ రిలిజియస్ పార్టీకి చెందిన ఇద్దరుమంత్రులు గతరాత్రి తమ రాజీనామాల ఇజ్రాయిల్ ప్రధాని డేవిడ్ బెన్ గురియన్‌కు అందిచ్చారు.

తమ రాజీనామాల తర్వాత వీరిద్దరు బెన్ గురియన్‌తో రాజకీయపరిస్థితిని చర్చించారు. ఇజ్రాయిల్ మిశ్రమ మంత్రివర్గంలో యూనిపైడ్ రిలిజియస్ పార్టీకి చెందిన ముగ్గురు మంత్రులున్నారు. వీరికి బడెంటిటీ కార్డులపై ఉపయోగించే "జ్య"అనే పద నిర్వచనంపై అభిప్రాయ భేదం పొడచూపి రాజీనామా ఇచ్చారు.

"బేగం" సంబంధార్థక పదం "బైగమి"

క్రిమినల్ జుడీషియల్ పరీక్షలో విచిత్ర సమాధానాలు

హైద్రాబాదు, జూన్ 25

రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ నిర్వహించిన క్రిమినల్ జుడీషియల్ పరీక్షలో అభ్యర్థులు కొందరు వ్రాసిన విచిత్ర సమాధానాలు ఇవి:

"బైగమి (బహుభార్యత్వం) అను పదం బేగం అను ఉర్దూ పదంనుండి పుట్టింది. బేగంఅంటే భార్య"

"బైగమి అంటే మానవులు పశువులతో వ్యభిచరించడం".

"సాలిటరీ కన్ ఫైన్‌మెంట్ (విడిఖైదు) అనే శిక్ష నేరస్తులయిన ఐరోపీయులకు అమెరికన్‌లకు విధిస్తారు.

"అబ్డక్షన్ (అపహరణ) అంటెవివాహితస్త్రీలను చెరచే నిమిత్తంవిదేశాలకుతొనిపోవడం

"కంటెంప్ట్ ఆఫ్ కోర్ట్" (కోర్టుధిక్కరణ)అంటేకోర్టువారి సరాల్లోగాని కోర్టులోగాని ఎవరైనా గోలచేస్తే కోర్టు కార్యక్రమం నాటికి ముగిసేవరకు మేజిస్ట్రేట్ విధించే ఖైదుశిక్ష

"అడల్ట్రీ (వ్యభిచారం) అంటే తక్కువ నాణెంగల వస్తును ఎక్కువ నాణెంగల వస్తువుతో కలిపి నాణ్యతను చెడగొట్టడం, ఇది సాధారణంగా వ్యాపారస్తులు చేస్తూ కాకాదార్లనుమోసగిస్తుంటారు ఇదినేరం" (ఎ. ఎన్. ఎస్.)

రేపు పనివారలసమ్మె ఉప సంహరణ

కొన్ని సిద్ధాంత విషయాలపై ప్రభుత్వంతో ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 25

గత పది దినాలుగా సాగుతున్న రేపు పనివారల సమ్మె నేడు ఉపసంహరింప బడింది. కార్మికులు తక్షణమే పనుల్లో చేరుతారు. ప్రధానినెహ్రూతో యీ సాయంత్రం గంటన్నర సేపు చర్చించిన తర్వాత ఆలిండియా పోర్టు అండ్ డాక్‌వర్కర్ల ఫెడరేషన్ అధ్యక్షుడు శ్రీ జి. హెచ్. కాళే సమ్మెఉపసంహరణ నిర్ణయాన్ని ప్రకటించారు.

రేపు పనివారల న్యాయమైన కోర్కెలను ఆమోదిస్తూ వారికి న్యాయం కలిగించడానికి ప్రభుత్వం సన్నద్ధంగా ఉన్నదంటూ ప్రధాని నెహ్రూ ఇచ్చిన హామీదృష్ట్యా సమ్మె ఉపసంహరింప బడుతున్నట్లు శ్రీకాళే ప్రకటనలో ఉంది. కొన్ని సిద్ధాంత విషయాల మీద ప్రభుత్వానికి ఫెడరేషన్ ప్రతినిధులకు మధ్య ఒప్పందం కుదిరినట్లుకూడా ఆయన అన్నాడు.

తక్షణమే సమ్మెను నిలిపివేసి పనుల్లో చేరాల్సిందిగా సమ్మె చేస్తున్న యూనిట్లన్నింటికీ టెలిగ్రాముల ద్వారా నిర్ణయం తెలియజేయబడింది. విదేశాంతర్వ్యవహారాల మంత్రిత్వశాఖలోని తనగదినుండి చర్చల అనంతరం వెలికివచ్చిన ప్రధాని నెహ్రూ చర్చలవల్ల సఫలితం లభించిందనీ సమ్మె ఉపసంహరింప బడుతుందనుకుంటున్నాననీ అన్నారు. ఆ తర్వాత శ్రీ కాళే సమ్మె ఉపసంహరింప బడినట్లు తెలియబరిచారు.

కౌన్సిల్‌కు ఉపాధ్యాయస్థానాల ఫలితాలు

తెలంగాణనుండికాళోజీ, మనోహరరావు;రాయలసీమనుండి సుబ్బాశాస్త్రి, రామకృష్ణయ్య గార్ల గెలుపు

హైద్రాబాద్, జూన్ 25

ఆంధ్రప్రదేశ్ ఎగువసభకు తెలంగాణ ఉపాధ్యాయ నియోజక వర్గపు రెండుస్థానాలకు శ్రీ కాళోజి నారాయణరావు, శ్రీ కె.మనోహరరావులు ఎన్నికయ్యారు. రాయలసీమ నుండి శ్రీడి. వి. సుబ్బాశాస్త్రి, శ్రీ సింగరాజు రామకృష్ణయ్య గెలిచారు.

నేడు ఆంధ్రప్రదేశ్ ఎగువ సభకు ఉపాధ్యాయ నియోజక వర్గపు ఎన్నికల ఫలితాలు ప్రకటింప బడ్డాయి.

సర్కార్ల నుండి గల నాలుగు స్థానాలకు ఎన్నికైనవారు వీరు: శ్రీ పి. శ్రీరామ్మూర్తి, శ్రీ దేశిరాజు సత్యసుబ్రహ్మణ్యం, శ్రీ వేంపల్లి పురుషోత్తం, శ్రీ గుమ్మళ్ళ రంగారావు నాయుడు.

టీచర్ల నియోజక వర్గాలలో పార్టీపరమైన అభ్యర్థుల్ని నిలుపలేదు.

ఈ ఫలితాలతో ఇప్పటికి 90 మంది సభ్యులుండే ఎగువసభలో 39 స్థానాల ఫలితాలు వెల్లడయినట్లు, గ్రాడ్యుయేట్ల నియోజక వర్గాలనుండి కలిగి 8 స్థానాల ఓట్ల లెక్కింపు రేపు జరుగుతుంది. రేపే అసెంబ్లీ నియోజక వర్గాలనుండి 31 మంది ఎన్నికకు కూడా పోలింగ్ జరుగుతుంది.

(యు. పి. ఐ.)

తిరుపతి కాటన్‌మిల్స్ నేషనల్ లేబర్ యూనియన్ భారత ట్రేడ్‌యూనియన్ల చట్టంక్రిందరిజిస్టరు చేయబడింది.

అధ్యక్షుడు శ్రీ ఆదికేశవులునాయుడు, సాధారణ కార్యదర్శి శ్రీ టి.వి ఆర్. సింగయ్య.

ధర్మకర్తృత్వ ప్రాంతాలలో అణుపరీక్షలు

ఆపబడాలని సోవియట్ యూనియన్, భారత ప్రతినిధుల తీర్మానాలు

న్యూయార్క్, జూన్ 25

సమితి ధర్మకర్తృత్వసంఘంముందు నిన్న సోవియట్ యూనియన్ ఒక తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ ట్రస్టీ షిప్ క్రింద ఉన్న పసిఫిక్ దీవులలో యునైటెడ్ స్టేట్సు అణ్వాయుధ పాటవ పరీక్షల జరుపడాన్ని ఆపివేయాలని కోరినది.

భారత ప్రతినిధి సర్ ఆర్థర్ లాల్ గూడా ట్రస్టీషిప్ క్రింద ఉన్న అన్ని ప్రాంతాలలోను అణ్వాయుధ పాటవ పరీక్షల నిలుపు చేయాలని మరొకతీర్మానాన్ని ప్రతిపాదించాడు.

మార్షల్ దీవుల ప్రజల పక్షాన వానిలో అణ్వాయుధ పరీక్షల జరుపరాదని సార్మన్ ధామస్ కోరాడు. స్థానిక ప్రజల సమ్మతి లేకుండానే ఈ పాటవపరీక్షలు జరుపబడుతున్నాయని వీరు విమర్శించారు. సోవియట్ ప్రతినిధి ఈ సందర్భంలో మాట్లాడుతూ మార్షల్ దీవులలోజరిపే అణుప్రయోగాలు స్థానికప్రజల ఆరోగ్యానికి భంగకరమని ఇవి మానవజాతికే ముప్పుముందు ముప్పును తేగలవనిఅన్నారు.

ఆ తర్వాత యునైటెడ్ స్టేట్సుప్రతినిధి తమ ప్రసంగంలో జెనీవా లోత్వరలో అణ్వాయుధ పరీక్షల నిలుపుదల గూర్చి నిపుణుల సంప్రదింపులు జరుపనుండగా సోవియట్ ప్రతినిధి వీనిని తీవ్రంగావిమర్శించడం బాగులేదన్నారు.

ఈ మధ్య పసిఫిక్‌లో ఈ అణు ప్రయోగాలవల్ల ఎట్టి ప్రమాదాలు వాటిల్లలేదని ఫ్రెంచి ప్రతినిధి యునైటెడ్ స్టేట్సును సమర్థించారు. మార్షల్ దీవులలోని ప్రజల రక్షణకు యునైటెడ్‌స్టేట్సు ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకోగలదన్న తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

అఫ్ఘాన్ ప్రధానితో డల్లెస్ సంప్రదింపులు

అఫ్ఘాన్ పాకిస్తాన్, సంబంధాల గూర్చి చర్చ

వాషింగ్‌టన్, జూన్ 25

నిన్న ప్రసిడెంట్ ఐసెన్‌హోవర్‌తో వైట్ హౌస్‌లో విందారగించిన తర్వాత అఫ్ఘాన్ ప్రధాని సర్దార్ మహ్మద్ దావూద్ స్టేట్ సెక్రెటరీ డల్లెస్‌తో రెండుగంటలసేపు సంప్రదించారు.

దావూద్ ఇక్కడికి మూడు రోజుల పర్యటనకై వచ్చాడు. డల్లెస్ మరియు ఇతను పరస్పర ప్రయోజనంగల అంశాల చర్చించారు. ఇందు ఆర్థిక అంశాలుగూడా చేరిఉన్నాయి. డల్లెస్ దావూద్ సమావేశంలో పాకిస్తాన్ అఫ్ఘానిస్థాన్ సంబంధాలుగూడా చర్చకు వచ్చాయట. యునైటెడ్ స్టేట్సు అఫ్ఘానిస్థాన్‌కు 65 మిలియన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసినది.

విజయవాడలోని నాగార్జున సాగర్ కాల్వల ఇంజనీరు ప్రధాన కార్యాలయం నిన్నటినుండి మూసివేయబడినది. ఇది జులై 5 వ తేదీ నుండి నల్లగొండ జిల్లా విజయపురి నార్త్, హిల్ కాలనీలో పనిచేస్తుంది.

దేహపరిశ్రమ విద్యాశిక్ష పరీక్ష

హైద్రాబాద్, జూన్ 25

1958జూన్‌లో నిర్వహింపబడిన ఫిజికల్ ఎజుకేషన్ రెండు సంవత్సరాల శిక్షణ కోర్సుపరీక్షాఫలితాలు ఈదిగువ ఇవ్వబడినవి:-

థియరీ ప్రాక్టికల్స్‌లో ప్యాస్ అయినవారు:-

1 2 3 4 5 6 7 8 9 10 11 12 14 16 17 18 19 20 21 22 23 24 26 27 28.

ప్రాక్టికల్స్‌లో ప్యాసయినవారు:- 13 15 25.

ప్రభుత్వాన్ని మోసగించిన వ్యాపారికి శిక్ష

న్యూఢిల్లీ, జూన్ 25

దొంగపత్రాలను దఖలుపరిచి ఉన్ని వస్త్రాల దిగుమతి లైసెన్సులను పొందిన న్యూఢిల్లీ వ్యాపారసంస్థ మేసర్స్ బింగు బ్రదర్సుకు ఆరోజున కోర్టు మూసివరకూ ఖైదు శిక్ష 7,500 రూ. ల జరిమానా విధించబడింది.

దేశీయాంగమంత్రిత్వ శాఖకు చెందిన ప్రత్యేక పోలీసు విభాగంవారు యీ కేసును దర్యాప్తుచేశారు.

ముంపుపాలయ్యేగ్రామాలవారికి ప్రత్యామ్నాయ భూమి ఏర్పాటు

పునరావాసానికి వేర్వేగ్రామాల నిర్మాణం: నాగార్జునసాగర్ ప్రాజెక్టు బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

హైద్రాబాద్, జూన్ 25

బ్రహ్మాండమైన నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంవల్ల ముంపుపాలయ్యే గ్రామాల్లోని ప్రజల పునరావాసానికై అన్ని నవీన సౌకర్యాలతోకూడిన సమూనా గ్రామాలు క్రొత్తగా ఏర్పాటు చేయబడుతాయని నేడు అసెంబ్లీలో ఇరిగేషన్ మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు ప్రకటించారు. ప్రాజెక్టు నిమిత్తంగా ప్రభుత్వం తీసుకున్న భూమికి తగిన నష్టపరిహారం ఇవ్వబడుతుందనీ ధనరూపంలోగాని ప్రత్యామ్నాయరూపంలోగాని యీనష్టపరిహారాన్ని గ్రామస్థులు గ్రహించవచ్చుననీ ఆయన తెలిపారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు (భూమి స్వాధీనత-ఆంధ్రప్రదేశ్ సవరణ) బిల్లుపై చర్చకు జవాబిస్తూ ఇరిగేషన్ మంత్రి శ్రీ జె.వి. నరసింగరావు పై విధంగా అన్నారు. నేడు అసెంబ్లీ యీ బిల్లును ఆమోదించింది ప్రాజెక్టు సౌకర్యాల ఫలితంగా భూముల వెలపెరుగకుండా యీ బిల్లుద్వారాజాగ్రత్తలు గైకొనబడుతాయి. ఇప్పటి వరకూ ఆంధ్రలో అమల్లోఉన్న యీ బిల్లు అవకాశాలు యిప్పుడు తెలంగాణకుకూడా విస్తరింపబడ్డాయి.

ప్రాజెక్టు అవసరాలకోసంప్రభుత్వం తీసుకున్న భూములకు నష్టపరిహారం నిర్ణయించేప్పుడు 1959 జులై 1నఉన్న రేటు పరిగణింపబడుతుందని శ్రీజె.వి. అన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి పనులు జరిపించుకొనే స్వార్థశక్తుల అవసరాలకు అనుగుణంగా నాగార్జునసాగర్ కాల్వల ప్రవాహమార్గాలు మార్చబడుతున్నాయన్న ఆరోపణను మంత్రి శ్రీ జె.వి. ఖండిస్తూ ఒకొక్కప్పుడు ప్రవాహ మార్గాల్ని మారిస్తే అధిక లాభాలుంటాయని తేలినప్పుడు అలాంటిమార్పులు అవసరమే అవుతాయని అన్నారు.

చర్చను ప్రారంభిస్తూ శ్రీ కావిలాల గోపాలకృష్ణయ్య (స్వ) నష్టపరిహారం మూడుసెల్లోగా యివ్వాలనీ ప్రత్యామ్నాయ భూములే యిచ్చేట్లయితే చిన్నరైతులకు ప్రాధాన్యతఉండాలనీ అన్నారు. శ్రీ వి. విశ్వేశ్వరరావు (కమ్యూ) కొన్నిచోట్ల ప్రభుత్వం తీసుకున్న భూములపై గూడా శిస్తు వసూలు చేస్తున్నారనీ ఇలాంటి తప్పులు జరక్కుండా జాగ్రత్తపడివసూలైన శిస్తుముదరాఇవ్వాలనీ కోరారు. శ్రీ దొడ్డానరసయ్య (కమ్యూ) సాధ్యమైనంత త్వరలో పునరావాస సౌకర్యాలు కల్పించాలనీ శ్రీ బస్వమానయ్య (స్వ) భూముల రూపంలోనే నష్టపరిహారం యివ్వాల్సిందనీ కోరారు. శ్రీ ఎల్లమందారెడ్డి (కమ్యూ) ప్రస్తుతం ప్రభుత్వం పోరంబోకుల్ని సేద్యం చేస్తున్న వారికికూడా నష్టపరిహారం లభించాలన్నారు. శ్రీ పి. వెంకటేశ్వర్లు (కమ్యూ) ప్రాజెక్టు సమీపంలోని సేద్యయోగ్యమయిన అడవిని బంజర్లను నష్టపరిహార భూములుగా కేటాయించాలని సూచించారు.

వినోదపు పన్నుబిల్లు ఆమోదం

నేడు శాసనసభలో మద్రాసు వినోదపు పన్ను (ఆంధ్ర ప్రదేశ్ విస్తరణ సవరణ) బిల్లు సెలెక్టుకమిటి నివేదించిన రీతిని ఆమోదించ బడింది. రాష్ట్రమంతటా ఒకేతీరున వినోదపు పన్ను వసూలును ఈ బిల్లు ఉద్దేశిస్తున్నది. స్థానిక సంస్థల తరపున వినోదపుపన్ను ప్రభుత్వమే వసూలుచేసి 20 శాతం వరకు పరిపాలనా ఖర్చులకు ఉంచుకొని 80 శాతం స్థానిక సంస్థల కిస్తున్న ఆంధ్రప్రాంతపు పద్ధతిని యీ బిల్లు ద్వారా తెలంగాణాకువిస్తరిస్తున్నారు

ఆంధ్ర ప్రాంతంలోవలె తెలంగాణలోకూడా భారతీయ నాటక ప్రదర్శనలు, సంగీత కచ్చేరీలు మున్నగు వాటిపై వినోదపు పన్ను లేకుండా ప్రభుత్వం చేస్తుందనీ క్రీడా ప్రదర్శనలను కూడా యీ మినహాయింపు క్రిందికి తేవడానికాలోచిస్తుందనీబిల్లుపై చర్చకు జవాబిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ శాసు బ్రహ్మానందరెడ్డి అన్నారు.

చర్చలో ప్రతిపక్షాలవారు వినోదపు పన్నును ప్రభుత్వం వసూలుచేసే పద్ధతిని విమర్శించారు. తెలంగాణలోవలె యీపన్నును స్థానిక సంస్థలే వసూలుచేసేపద్ధతి ఆంధ్రకు విస్తరింపజేయాలని వారు కోరారు. సినిమాలలో తక్కువతరగతి టికెట్లపైకూడా పన్ను అధికంగా ఉంది కనుక తగ్గించాలనీ ఈ పన్ను ఎగవేత ఆంధ్రలో ఎక్కువగా ఉన్నందున జాగ్రత్తగైకొనాలనీ శ్రీ పి.వెంకటేశ్వర్లు (కమ్యూ) సూచించారు. శ్రీ బస్వమానయ్య (స్వ) వినోదపుపన్నును అమ్మకంపన్ను శాఖ వారు వసూలు చేయడం మొదలయితే మరింత అవినీతి పెరుగుతుందని ఆపద్ధతిని వ్యతిరేకించారు. శ్రీ ఎం. సత్యనారాయణరాజు (సోష్ సినిమాల ఆదాయాన్నిబట్టి ప్రదర్శన పన్ను ఉండాలిగాని ఒక నిర్ణీతపన్ను విధించడం కూడదన్నారు.

సెలెక్టుకమిటీ నివేదిక ప్రకారం వినోదపుపన్ను రేట్లు తెలంగాణాలో తక్కువచేస్తూ బిల్లుఅంశాలు సవరింపబడినాయి. ఈ అంశాన్ని తెలంగాణా ప్రాంతీయ సంఘం ఆమోదించాలంటూ శ్రీ ఎం. రాజేశ్వరరావు (కాం) తెచ్చిన పాయింటాఫ్ ఆర్డర్‌ను స్పీకర్ తోసివేశారు. ఇది ఆదాయం తెచ్చే బిల్లు కనుక ప్రాంతీయసంఘానికి నివేదించక్కరలేదని ఆయనఅన్నారు

ప్రతిపక్షాల సవరణలన్నీ తోసివేయబడిన పిమ్మట బిల్లు ఆమోదింపబడింది. (యు.పి ఐ)

మా తగ్గింపు కూపనులు కొని.

మరియు

అదేరోజు సర్వీసు + డిస్కౌంట్ పొందండి.

పరిశుభ్రతయే మా అదనపు ప్రత్యేకత.

ఫ్యాయన్స్

A.A. ఎలక్ట్రిక్ - డ్రైక్లీనర్

ఒక్క నెల్లూరుజిల్లాలో 1956-57లోనే 9154 మద్యనిషేధోల్లంఘనలు

జరిమానాలుగా లక్షా 25 వేలు వసూలు చేశారని హోంమంత్రి వివరణ

హైదరాబాద్, జూన్ 24

ఒక్క నెల్లూరుజిల్లాలోనే 1956-57 సంవత్సరంలో మద్యనిషేధోల్లంఘన నేరాలనుండి జరిమానాల రూపంగా లక్ష 25 వేల రూపాయలు వసూలు చేయబడినట్లు నేడు రాష్ట్ర శాసనసభలో శ్రీ కె. కాశిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ హోంమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి చెప్పారు. నెల్లూరు జిల్లాలో ఆ ఒక్క యేడాదిలో నే 9154 మద్యనిషేధోల్లంఘనం కేసులు వచ్చాయట ఈ కేసుల సందర్భంగా 9151 మందికి శిక్షలు విధింపబడ్డాయనీ 3299 మందికి జరిమానాలువిధింపబడ్డాయనీ హోంమంత్రి వివరించారు.

భువనగిరి, రామన్నపేటలకు కలిపి ఒకే కోర్టుఉండడంవల్ల కేసుల సంఖ్య హెచ్చుగా ఉండడంవల్ల కేసులపరిష్కారంలో ఆలస్యం జరుగుతున్నదని శ్రీ కె. రామచంద్రారెడ్డి వేసినమరో ప్రశ్న కాయన సమాధానమిచ్చారు.

మద్యనిషేధం ఉల్లంఘన కేసుల ద్వారావచ్చిన ధనాన్ని మద్యనిషేధ ప్రచారానికి వినియోగిస్తారాఅని ప్రశ్నించగా హోంమంత్రి సభ్యులు స్వేచ్ఛందంగా ఆ ప్రచారానికి పూనుకోవచ్చునన్నారు.

తాష్కెంట్‌లో ఆసియా ఆఫ్రికా చలన చిత్రోత్సవం

మాస్కో, జూన్ 25

ఈ ఏడాది ఆగస్టు 20 నుండి సెప్టెంబరు 3వ తేదీ వరకూ ఉజ్బెక్ రాజధాని తాష్కెంట్‌లో ఆసియా ఆఫ్రికా దేశాల అంతర్జాతీయ చలనచిత్రోత్సవం జరుగుతుంది. మధ్య ఆసియా, ట్రాన్స్‌కాకేషియన్ రిపబ్లిక్కులకు చెందిన ప్రముఖ సోవియట్ కళాకారులతోకూడిన యీ ఉత్సవ నిర్వాహక సంఘం తాష్కెంట్‌లో ఏర్పడింది

గత ఏడాది సెప్టెంబరులో పెకింగ్‌లో జరిగిన ఆసియా దేశాల చలనచిత్రోత్సవ ఉత్తమ సాంప్రదాయాలను యీ ఉత్సవం కొనసాగిస్తుంది. పెకింగ్ ఉత్సవంలో పాల్గొన్న 14 దేశాల ప్రతినిధులు యిటువంటి ఉత్సవాలను ప్రతిఏటా జరపాలనేవాంఛ వెల్లడించారు. ఈ ఏడాది ఆఫ్రికా దేశాల ఫిలిం పరివారలుకూడా యీ ఉత్సవంలో పాల్గొంటారు.

నిర్వాహక సంఘం 33 దేశాలకు ఆహ్వానాలు పంపడమూ, అవి అంగీకరించబడడమూకూడా జరిగింది ఉజ్బెకిస్తాన్, తజికిస్తాన్, కజక్‌స్తాన్, తుర్కుమేనియా, అర్మీనియా అజెర్‌బైజాన్ జార్జియాల ఫిల్ములు సోవియట్ దేశంతరపున ప్రదర్శించబడతాయి.

పూర్తి ఫీచర్ ఫిల్ములూ, చిన్న చిన్న సులభవిజ్ఞాన చిత్రాలూ, డాక్యుమెంటరీ చిత్రాలూ, కార్టూన్ ఫిల్ములూకూడా ఈ ఉత్సవంలో ప్రదర్శించబడతాయి. ప్రతిదేశమూ ఒకటి రెండు ఫీచర్ ఫిల్ములూ, ఎన్నయినా చిన్న చిన్న చిత్రాలు పంపవచ్చును. స్వంతఫిల్ము పరిశ్రమలేని దేశాలనుయీ ఉత్సవానికి తమ ప్రతినిధులను అతిథులుగా పంపవలసిందని కోరడం జరిగింది.

మరో ఇండో సోవియట్ సంయుక్త చిత్రం

తాష్కెంట్ ఫీచర్‌ఫిల్ము స్టూడియోస్ (సోవియట్ దేశం), కలకత్తా స్టూడియోస్ (ఇండియా)-యీరెండు కలసి "కోమ్‌దే, మదన్"అనే చిత్రాన్ని సంయుక్తంగా నిర్మించదలచుకున్నాయి. ఇదే పేరుతో పదవశతాబ్దంలో బెదిల్ అనే మహాకవి రచించిన పద్యకావ్యం దీనికి ఆధారం.

సూరత్‌లో కలరాకు 23 గురి మృతి

147 గురికి వ్యాధి సోకినది

సూరత్, జూన్ 25

సూరత్‌లో కలరా వ్యాధికి యింతవరకూ 23 గురు చనిపోయారని అధికారికంగా ప్రకటించబడింది.

ఇంతవరకూ 147 గురికి కలరా వ్యాధి సోకిందని మునిసిపల్ హెల్తు ఆఫీసర్ శ్రీ శార్దుల్ పాండ్య తెలియజేశారు. ప్రజలకు కలరా నిరోధ టీకాలిస్తున్నారు.

ఆంధ్ర సినిమా ఆపరేటర్ల పరీక్షలు

హైదరాబాద్, జూన్ 25

ఆంధ్రసినిమా ఆపరేటర్లకై గవర్నమెంట్ బోర్డుఆఫ్ ఎగ్జామినేషన్స్ నిర్వహించే సినిమా ఆపరేటర్ల పరీక్షల మూడవసెషన్ విజయవాడలో 1959 జనవరి 19 వ తేదీనుండి జరుగుతవి వీనికై 1958సంవత్సరం 20వ తేదీవరకు దరఖాస్తులు పంపుకోవాలి.

విళంబి. సం॥ ఆషాఢ శు॥ దశమి
సూ. 8-40 చిత్త. ప. 1-55
రా. వ 7-10 మొ; 8-40 వరకు.
(శాలివాహన శకము : 5-4-1880)
1958 జూన్ 26 గురువారము.

స్వార్థాన్ని సంఘపరం జేయండి

స్వార్థముపల్లకిలోగే ఉత్సాహశక్తిని చంపడం మంచిదా అని కొందరంటున్నారు. స్వార్థం అనగా ఎట్టిది? బజారుకుపోయి మామిడిపండ్లు కొనేవ్యక్తి వాటిని ముందు తన పిల్లలకు పెట్టి, మిగిలితే తాను తింటాడు. స్వార్థమూ ఇది పరమార్థమా? నాకీ యాత్రలో చిన్నఊళ్ళల్లో గాడిదలు, పెద్ద బస్తీలలో రేడియోలు నిద్రపట్టనీయవు. పిల్లలజబ్బు మొదలైన బాధలవల్ల సంసారులనేకులు నిద్రించరు. వారిలో త్యాగంలేదా? సంచారినైన నా మెళకువ పరమార్థమూ సంసారులయినవారి మెళకువ స్వార్థమూ? స్వార్థాన్ని సంఘపరంజేస్తే సరిపోతుంది.

— వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్. నెం. 3280
1958 జూన్ 26
గురువారము

విద్యార్థులు- ఆటలు

ఈ తరము విద్యార్థులలో విద్యాప్రమాణాలు పతనమైన సత్యమును గూర్చి మన దేశములోని విద్యావేత్తలు పదేపదే ప్రస్తావించుచున్నారు. ఈ నాటి విద్యార్థుల అజ్ఞానము అత్యంత సంతాపకరముగానున్నది విద్యారంగములోని యీ పరిస్థితి యే క్రీడారంగమునగూడ కనుపించుచున్నది. విద్యాప్రమాణాల పతనమునుగూర్చి మనవారు చూపుచున్న ఆందోళన క్రీడా ప్రమాణాల పతనమునుగూర్చి చూపుచున్నట్లు కానరాదు. మొత్తముమీద విద్యార్థుల వైజ్ఞానికాభివృద్ధితోపాటు క్రీడా కార్యకలాపాల అభివృద్ధిని గూర్చికూడ ప్రత్యేక శ్రద్ధ వహించవలసిన అవశ్యకత కలదు.

ఈనాడు విద్యార్థుల పరిస్థితిని పరిశీలించినప్పుడు వీరి పరిస్థితి అత్యంత అసంతృప్తికరముగా నున్నదని చెప్పకతప్పదు. నేటి విద్యార్థిలో విద్యాప్రమాణాలు ఎంతయో దిగజారిపోయినవి; ప్రపంచజ్ఞానముకూడ యీనాటి విద్యార్థిలో తగినంతగా కనుపించుటలేదు; గ్రంథపఠనాసక్తి చాల తక్కువగా నున్నది. క్రీడా కార్యక్రమాలయందు ఆసక్తి గూడ తగినంతగా లేదు. నేటి విద్యార్థిలోకమునందు రాజకీయాల అభిరుచి హెచ్చుగా కనుపించుచున్నది విశేషించి గ్రూపు రాజకీయాలతో సంబంధముకలిగి రాజకీయ సంస్థలు మరియు పరిపాలనా సంస్థలు మొదలైనవాని ఎన్నికల కోలాహలమునందు ప్రధాన పాత్రను వహించుట విద్యార్థిలోకముయొక్క శ్రేయస్సుకు తగినట్టిదికాదు. విద్యార్థి తన వ్యక్తిత్వమును వైజ్ఞానికముగా, శారీరకముగా, నైతికముగా అభివృద్ధి చేసికొనుటకు మన పాఠశాలలు, కళాశాలలు ఉపయోగపడవలెను. ఇందుకొరకు సర్వతోముఖమైన కృషి జరుగవలసి ఉన్నది. ఈ సర్వతోముఖ కృషిలో క్రీడా కార్యకలాపాలకు ప్రత్యేకప్రాధాన్యత కలదు.

ఈనాడు మన దేశమును పీల్చి పిప్పిచేయుచున్న జాడ్యములు కొన్ని కలవు. వీనిలో అనైక్యత, అసూయ, విద్వేషము, దురభిమానము, ప్రతిభను అణగద్రొక్కుట మొదలైనవి పేర్కొనదగి యున్నవి. వీని ప్రభావము విద్యార్థుల లేత హృదయాలమీద కూడ పడుచున్నదని చెప్పుటకు కొన్ని నిదర్శనాలు కలవు. శైశవమునందే విద్యార్థి హృదయమున మొలకెత్తిన యీ విషవృక్షము పెరిగి, పెద్దదై, పూచి ఫలించి ఎటువంటి దుష్టపరిణామాలను కలిగించగలదో సులభముగా ఊహించవచ్చును. అనైక్యత, ముఠాలు, అసూయ, విద్వేషము అను దుర్గుణాలు క్రీడారంగమునగూడ ప్రాధాన్యత వహించుట అత్యంత సంతాపకరమైన సత్యము. ఈ మధ్య జరిగిన ఆసియా ఆటల పోటీలు ముగిసిన తరువాత పత్రికా విలేఖరులతో ప్రసంగించుచు ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ భారత దేశపు టీములకు అంతరంగిక విభేదాలవలన, ముఠా విద్వేషాల వలన నష్టము కలిగినదని ఉద్ఘాటించినారు. ఈ కారణాలవలన ఉత్తమ సమర్థత కలిగినవారిని భారతదేశపు టీములలో చేర్చుకొనుట జరుగలేదని శ్రీ నెహ్రూ తమ విచారమును వెల్లడిచేసినారు. క్రీడారంగమున ఇటువంటి ముఠావిద్వేషాలు ప్రవేశించుట భవిష్యత్తుకు అత్యధిక హానికరమైన సంగతి.

క్రీడా రంగమును అభివృద్ధి పరచవలసిన ఆవశ్యకత కలదు విద్యార్థులలో ఆటలయందు సరియైన ఆసక్తిని పెంపొందజేయవలసిన ఆవశ్యకత కలదు. ఈ విషయమై కేంద్ర, రాష్ట్ర విద్యాశాఖలు ప్రత్యేక శ్రద్ధను తీసికొనవలసియున్నది. ఈ సందర్భమున కేంద్ర ప్రభుత్వము ఒక ఉన్నతాధికార సంఘమును త్వరలో నియమించగలదని తెలియుచున్నది. ఈ సంఘము దేశములో పర్యటనగావించి, క్రీడా కార్యకలాపాల పరిస్థితిని పరిశీలించి, తగిన సూచనలు గావించగలదని తెలియుచున్నది. హాకీ, క్రికెటు, ఫుట్‌బాల్ మొదలైన ఆటలతోపాటు, దేశీయ క్రీడలకుగూడ తగిన ప్రోత్సాహము లభించుట అవసరము. ఈ సత్యమును యీ ఉన్నతాధికార సంఘము గమనించి, యీ విషయమైకూడ కావలసిన సూచనలు చేయగలదని ఆశించుచున్నాము.

ఒక్క ఓటూ లేకపోయినా పోటీకి నిలిచిన అభ్యర్థులు!

నేడే అసెంబ్లీనుండి ఎగువ సభకు జరిగే ఎన్నికలలో పోలింగ్

హైదరాబాద్, జూన్ 25

జూలై 1 న ఏర్పడనున్న ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు స్థానిక సంస్థల నియోజక వర్గాలనుండి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్ విజయం చాలమందికి సంతృప్తిని కల్గించినా కాంగ్రెసు వాదులు ఐక్యంగా కృషిచేస్తే ఉత్తర, మధ్య సర్కార్ల నియోజక వర్గాలనుండి మరో యిద్దరు కాంగ్రెస్ అభ్యర్థులు ఎన్నుకోబడి ఉండేవారని భావించబడుతున్నది.

జూలై 7 వ తేదీన ఈ ఎగువసభకు రాష్ట్రపతి ప్రారంభోత్సవం చేస్తారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల నియోజక వర్గాలనుండి కూడ పోలింగ్ పూర్తయింది. ఇక అసెంబ్లీనుండి జరగవలసిన ఎన్నికలకు రేపు పోలింగ్ జరుగుతుంది.

అసెంబ్లీనుండి 31 మందిని ఎగువ సభకు ఎన్నుకోవలసి ఉంది. స్వతంత్రులుగా పోటీచేస్తున్న వారిలో ఖమ్మం జిల్లా కాంగ్రెసు మాజీ కార్యదర్శి శ్రీ జి. కృష్ణారెడ్డి, వర్గముఖ పత్రికా రచయిత శ్రీ కొవ్విడి లింగరాజు, శ్రీ వుట్లా సుబ్బయ్య శ్రీ టి. కృష్ణ మోహనదాస్ పోటీనుండి విరమించుకొన్నారు.

పోటీనుండి విరమించుకోవాలని నేడే నిర్ణయించుకొన్న శ్రీ కొవ్విడి ఒక ప్రకటనలో తను బలపర్చగలమని వాగ్దానంచేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

మిగిలిన స్వతంత్ర అభ్యర్థులలో కొందరు తీవ్ర ప్రచారం కొనసాగిస్తున్నారు. వారిలో శ్రీయుతులు బెజవాడ పాపిరెడ్డి, చిన్న శివారెడ్డి, ముసలిరెడ్డి, బుచ్చి అప్పారావు, శ్రీమతి కె. ఈశ్వరీబాయి, ప్రేమకుమార్ మొదలైన వారున్నారు.

ప్రజా పార్టీ అభ్యర్థి శ్రీ పైడా వెంకటనారాయణను మొన్నటి పత్రికలో పేర్కొన్న 8 మంది సభ్యులే గాక శ్రీ బత్తిన సుబ్బారావు కూడ బలపరుస్తున్నారు. శ్రీ ఏగూరు చిన్నప్పతోసహా ప్రజా పార్టీ సభ్యులందరూ యింకా శ్రీయుతులు దురిశేటిగోపాలరావు, బొజ్జా అప్పలస్వామిగార్లు శ్రీ వెంకటనారాయణను బలపరుస్తూ డటం పాఠకులకు విదితమే.

స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రజా పార్టీ కార్యదర్శి డా॥ టి. వి. ఎస్. చలపతిరావును పోటీనుండి విరమించుకోవలసిందిగా తాను కోరినట్లు పార్టీ అధ్యక్షుడు శ్రీ బత్తిన రామకృష్ణారెడ్డి, ఎం. ఎల్. ఏ. నేడు మా విలేఖరికి తెలియజేశారు. ఆయన పార్టీ యేతర సభ్యుల బలంతో పోటీచేయ సంకల్పించారనీ, కాని ఆ విధంగా తగినన్ని ఓట్లు వచ్చే అవకాశం లేనందువలననే పోటీనుండి విరమించుకోవలసిందిగా తాను డా॥ చలపతిరావుకు చెప్పినట్లు శ్రీ రామకృష్ణారెడ్డి అన్నారు. ఆయన విజ్ఞప్తిపై డా॥ చలపతిరావు పోటీనుండి విరమించుకొన్నారు.

అసెంబ్లీనుండి ఎగువ సభకు పోటీ చేస్తున్న అభ్యర్థులు పోలింగ్ తేదీ దగ్గర పడటంతో ముమ్మరంగా ప్రచారం సాగిస్తున్నారు. కాని ఈ సందర్భంలో కొందరు శాసన సభ్యుల వైఖరి శోచనీయంగా ఉంది. తన ఓటును అనేక మందికి రహస్యంగా వాగ్దానం చేస్తున్న వారి వర్తనను చాల మంది నిరసిస్తున్నారు. శాసన సభ్యుల స్థాయికి వచ్చినవారు కూడ ఈ విధంగా ప్రవర్తించడం విచిత్రంగా ఉన్నదని కొందరు అభ్యర్థులు, శాసన సభ్యులు కూడ వెలిబుచ్చారు. స్వతంత్రులుగా పోటీచేస్తున్న వారిలో కొందరు తమకు యితరత్రా 8 ఓట్లు ఉన్నవనీ యిక ఒకటి, రెండు ఓట్లే తక్కువనీ ఓటర్లదగ్గరకు వచ్చి చెబుతున్నారు. ఉదాహరణకు స్వతంత్రుడుగా పోటీచేస్తున్న పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన ఒక హరిజన అభ్యర్థి తనకు ఆ జిల్లాలోనే ఆరు ఓట్లున్నవంటున్నాడు. ఈ విధమైన ఊహాలతోనే స్వతంత్ర అభ్యర్థులలో పలువురు పోటీకి నిలిచినట్లు కనబడుతున్నది- అందులో కొందరికి ఒక ఓటుకూడ వచ్చే అవకాశం కనిపించడంలేదు- పోటీనుండి విరమించుకోవలసిందిగా వారిని ప్రాపోజ్ చేసినవారు చెప్పినా వీరు వినడంలేదు- (మా. వి)

ఆంధ్ర సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు

డిబెంచర్ల గ్యారంటీ హెచ్చింపుకు శాసనసభ ఆమోదం

హైదరాబాద్, జూన్ 25

ఆంధ్ర సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకు జారీచేయు డిబెంచర్ల విషయంలో గ్యారంటీని రు. 750 లక్షలకు పెంచే ప్రభుత్వ తీర్మానాన్ని ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ ఆమోదించినది. దీనిని రాష్ట్ర సహకార మంత్రి నవాబ్ మెహదీనవాజ్‌జంగ్ ప్రతిపాదించారు. ప్రస్తుతం ఈ బ్యాంకు డిబెంచర్లకు ప్రభుత్వం ఇస్తున్న గ్యారంటీ రు. 500 లక్షల వరకు గలదు.

కొత్త పద్ధతి పశు పోషణవలన పాల ఉత్పత్తి పెరుగుదల

సోవియట్ రష్యాలో సాధించబడిన వైనం

న్యూఢిల్లీ, జూన్ 25

సోవియట్ యూనియన్‌లో పశుపోషణలో అధునాతన పద్ధతుల్ని ప్రయోగించడంవలన యిటీవలగా అక్కడ పాల ఉత్పత్తి బాగా పెగిరినట్లు ఎఫ్. ఏ. ఓ. నివేదికలో పేర్కొనబడింది.

అయితే ఒకటి రెండు ఆవులుగల వ్యక్తులులేక చిన్న శాలలపై ఆధారపడడాన్ని విరమించే స్థితికి యింకా సోవియట్ రష్యా రాలేదని ఆ నివేదిక పేర్కొన్నది.

అధిక వర్షాలకు పల్లపు ప్రాంతాలముంపు

సూరత్ ప్రాంతంలో సంఘటన

సూరత్, జూన్ 25

సూరత్ నగరంలోనూ ఆ చుట్టూ ఉన్న ప్రదేశంలోనూ నిన్న ఎడతెగ వర్షాలు పడినవి.

పల్లపు ప్రాంతాలు నీటిలో మునిగిపోయినవి. నీరు పొలాలు, యిండ్లు, గోదాములలోనికివచ్చి చాల నష్టాన్ని కలిగించినది.

జిల్లాలలోకూడ వర్షాలు ఎక్కువగా కురిసినవి. వ్యవసాయపనులు ప్రారంభమైనవి.

తూర్పు కంబోడియాపై దక్షిణ వియత్నాం దాడి

ఒకగ్రామాన్ని వశపర్చుకొన్నట్లు అధికారప్రకటన

పాన్‌పెన్, జూన్ 25

దక్షిణ వియత్నాం సైనికులు ఈశాన్య కంబోడియాపై దాడి జరిపినట్లు ఒక గ్రామాన్ని ఆక్రమించుకొన్నట్లుఅధికారికంగాప్రకటించబడింది.

కంబోడియా ప్రధాని దేశప్రజలకు ఒక విజ్ఞప్తి ప్రకటన గావిస్తూ దేశానికి ఏర్పడిన ఈ ప్రమాదాన్ని గుర్తించి ఐక్యం కావాలని కోరారు.

ఆ ప్రాంతాన్ని తిరిగి స్వాధీన పర్చుకోడానికిగాను కంబోడియా సైన్యంపంపించబడింది.

కాశ్మీర్ శాసనసభ సమావేశం

శ్రీనగర్, జూన్ 25

కాశ్మీర్ శాసనసభ ఆగస్టులో 3 వారాలపాటు సమావేశం కాగలదు.

కాశ్మీర్ శాసనసభఆగస్టు 6 నుండి సమావేశమైతే లెజిస్లేటివ్ కౌన్సిల్ ఆగస్టు 7 వ తేదీనుండి సమావేశము కాగలదు

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలు:

ఆంధ్రలోమద్యనిషేధం అమలుకు గత ఏడాది రు. 27 లక్షల ఖర్చు

పాఠ్యగ్రంథాల జాతీయకరణ పథకాన్ని మూడేండ్లలో అన్ని తరగతులకూ విస్తరింప జేయగలమని విద్యామంత్రి

(మా అసెంబ్లీ విలేఖరి) హైదరాబాద్, జూన్ 25

హోంమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో ఒక ప్రశ్నకు జవాబిస్తూ ఆంధ్ర ప్రాంతంలో మద్యనిషేధాన్ని అమలు జరపడానికి గత సంవత్సరం 37 లక్షల రూపాయిల ఖర్చయిందని చెప్పారు. అదే కాలంలో మద్యనిషేధ ఉల్లంఘన నేరాలలో జరిమానాల రూపంలో రు. 28 లక్షలు వసూలయినదన్నారు.

తెలంగాణ ప్రాంతంలో మద్యనిషేధం లేదు.

పాఠ్య గ్రంథాల జాతీయకరణ

విద్యామంత్రి శ్రీ బులుసు ప్రభాకర పట్టాభిరామారావు మరో ప్రశ్నకు జవాబిస్తూ మొత్తం అన్ని తరగతుల పాఠ్యగ్రంథాలను వచ్చే మూడేండ్లలో జాతీయం చేయడానికి తగుచర్యలు గైకొనబడగలవన్నారు.

గత మే నెలలో ప్రారంభించబడిన ఈ పథకం ప్రభుత్వ వ్యాపార ప్రయత్నమని మంత్రి అన్నారు. ఈ అంశంలోని లాభనష్టాలను గురించి యిప్పుడే అంచనా వేయలేమన్నారు. ఈ సంవత్సరం ఐదవ తరగతికి తెలుగు రీడర్ ముద్రించబడినదని ఆయనన్నారు. జిల్లా విద్యాశాఖాధికార్ల ద్వారా విద్యార్థులకు ఈ గ్రంథాలు సరఫరా చేయబడుతున్నవి. పాఠశాలాడిప్యూటీ ఇన్స్‌పెక్టర్లు, పాఠశాలల సహకార స్టోర్స్ ద్వారా కూడ సరఫరా చేయబడును. ఈ పుస్తకాల్ని ప్రయివేటు పుస్తక విక్రేతల ద్వారా సరఫరా చేయడం వాంఛనీయం కాదని, ఈ సందర్భంలో బ్లాక్‌మార్కెట్ జరిగే అవకాశ మున్నదని మంత్రి అన్నారు.

బోధన్ చక్కెర ఫ్యాక్టరీ

ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి శ్రీ కాళిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ బోధన్ చక్కెర ఫ్యాక్టరీలో పారిశ్రామిక శాంతి పరిపోషణకై ఒక ఒప్పందం కుదిరినదన్నారు. 1957 నవంబర్ 8వ తేదీన కుదిరిన ఆ ఒప్పందం ప్రకారం 1956 ఆగస్టు 9 నుండి కార్మికుల జీతాలు, అలవెన్సులు హాలీ స్కేలు సమాన కల్దారు స్కేలుకు మార్చబడును. 1957 డిసెంబరు నుండి ఈ విధంగా కల్దారులో చెల్లించడం జరుగుచున్నది. 1958 ఫిబ్రవరి మాసాంతంలోగా బకాయలు తీర్చబడాలని నిర్ణయించబడింది.

హోంమంత్రి శ్రీ కె.వి. రంగారెడ్డి శ్రీ నంబూరి శ్రీనివాసరావు ప్రశ్నకు జవాబిస్తూ మద్యనిషేధాన్ని ఉల్లంఘించిన కేసులలో జరిమానాల ద్వారా 1957-58 సంవత్సరంలో ఏ జిల్లానుండి ఎంత వచ్చినదీ, మద్యనిషేధాన్ని అమలు జరపడంలో ఎంత ఖర్చయినదీ వివరించారు.

అమలాపురంలో అగ్నినిర్వాపక దళ స్టేషన్

హోంమంత్రి శ్రీ జి. నరసింహమూర్తి ప్రశ్నకు జవాబిస్తూ ప్రారంభ వ్యయం రు. 85,950, ఏటా అయ్యే ఖర్చు రు. 35,950తో అమలాపురంలో ఒక అగ్నినిర్వాపకదళ స్టేషన్‌ను నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించినదనీ అది ఈ ఆర్థిక సంవత్సరంలోనే ప్రారంభమౌతుందనీ చెప్పారు. ప్రారంభ వ్యయంలో రు. 81,000 భవన నిర్మాణానికి అవుతుంది.

పొదుపు ఉద్యమం

ఆర్థికమంత్రి శ్రీ కాసుబ్రహ్మానంద రెడ్డి శ్రీ పి వెంకట సుబ్బయ్య ప్రశ్నకు జవాబిస్తూ చిన్న మొత్తాల పొదుపు ఉద్యమానికి కొంత సహాయం చేయవలసిందిగా ప్రభుత్వోద్యోగులు కోరబడినారన్నారు. నెలకు 800 కు పైగా జీతం వచ్చేవారు రు. 30, రు. 500 వచ్చేవారు రు. 15, రు. 3000 వచ్చేవారు రు. 10, రు. 100 వచ్చేవారు రు. 5, రు. 50 వచ్చేవారు రు. 2, అంతకు తక్కువ వచ్చేవారు రు. 1 చొప్పున స్మాల్ సేవింగ్స్‌కు తోడ్పడాలని కోరబడినారు. అయితే యిది నిర్బంధంకాదు ఉద్యోగులలో పొదుపరితనాన్ని ప్రోత్సహించడానికి ఈ పథకం దోహదం చేయగలదని మంత్రి అన్నారు.

ఈపథకానికిమంత్రులెంత విశాలమిచ్చినదనీయిప్పుడేచెప్పలేననీ తానుమాత్రం రు400యిచ్చానని యన్నారు.

గజ్వేల్ లో హరిజన కాలనీ

గజ్వేలులోహరిజనకాలనీ నిర్మాణానికి కేంద్రం రు. 41,700 ను మంజూరి చేసిందని శ్రీమతి అరుట్ల కమలాదేవి ప్రశ్నకు జవాబిస్తూ విద్యా సంఘ సంక్షేమ శాఖలమంత్రి శ్రీ పట్టాభి రామారావు అన్నారు. గజ్వేలులో 60 యిండ్ల నిర్మాణం ప్రారంభమైనది.

నిస్సహాయుల గృహాలు

నిస్సహాయులైన వారికి సికింద్రాబాద్, పండరిపురం (గుంటూరు), వాల్తేరు, ధూల్‌పేట్ (హైదరాబాద్) లలో నాలుగు రక్షణ గృహాలుపని చేస్తున్నవని మంత్రి శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు. వీటికి సుమారు రు. 59.200 ఖర్చవుతుందని అంచనావేయబడింది. కేంద్ర ప్రభుత్వం ఏమీ యివ్వలేదు. రాష్ట్రప్రభుత్వమే కొంత గ్రాంటు యిచ్చింది.

ప్లానింగ్‌మంత్రి శ్రీ వి. బి. రాజు శ్రీ పోతుల గున్నయ్య ప్రశ్నకుజవాబిస్తూ ద్వితీయ పంచవర్ష ప్రణాళికలోని వివిధ రోడ్డు, భవన, ఇరిగేషన్ ప్రాజక్టు కార్యక్రమాలు రాష్ట్రంలోని రాళ్లుకొట్టేవారికి, వెండి బంగారు పనులుచేసేవారికి, వడ్రంగులకు పని కల్పించగలవన్నారు.

న్యాయశాఖామంత్రి శ్రీ గ్రంధి వెంకటరెడ్డి నాయుడు ఒక ప్రశ్నకు జవాబిస్తూ హైదరాబాద్, సికింద్రాబాదు నగరాలలోని సివిల్ మరియు క్రిమినల్ న్యాయ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించడానికి ప్రభుత్వం సంకల్పించినదని అన్నారు. ఉభయ నగరాలపై అధికారంగల కొన్ని కోర్టుల్ని ప్రస్తుతం సికింద్రాబాదులోగల కోర్టుభవనాలలోనే నెల కొల్పడం జరుగుతుందన్నారు.

కమ్యూనికేషన్లమంత్రి శ్రీ మందముల నరసింగరావు శ్రీ వెంకట సుబ్బయ్య ప్రశ్నకు జవాబిస్తూ పంచాయితీలు, ప్రయివేటు సంస్థలు, ప్రభుత్వ సంస్థలు, పాఠశాలల రేడియోరిసీవింగ్ సెట్సు పరిపోషణ బాధ్యతను వహించవలసిందిగా ప్రభుత్వం స్టేట్ బ్రాడ్‌కాస్టింగ్ శాఖను కోరినదన్నారు.

దేవాదాయాల మంత్రి శ్రీ అనగాని భగవంతరావు శ్రీ ఎల్లమందా రెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ తిరుపతిలోసంగీత నృత్యపాఠశాలను నెలకొల్పాలని తిరుపతి దేవస్థానం ట్రస్టీలబోర్డు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిందనీ ప్రభుత్వం ఈ అంశాన్ని పరిశీలిస్తున్నదనీ అన్నారు.

మొరాకోలోని ఫ్రెంచి సైన్యాలు

తత్క్షణమే ఖాళీ చేయాలని అభ్యర్థన

రాబట్, జూన్ 25

మొరాకో ప్రధాని బిదేశాంగ మంత్రి అయిన అహ్మద్ బాల్ ఫ్రెజ్ నిన్న ఫ్రెంచి రాయబారి అలగ్జాండ్రెతో పరోక్షంగా కలసినప్పుడు మొరాకో నుండి త్వరితంగా ఫ్రెంచి సైన్యాలు ఖాళీ చేయాలని మరొకమారు కోరారు.

ఉత్తర ఆఫ్రికన్ నాయకులతో బాల్ ఫ్రెజ్ ట్యూనిస్‌లో సంప్రదించి వచ్చిన మీదట ఫ్రెంచి రాయబారితో సమావేశ మవడం ఇదే తొలిమారు.

వీరి సమావేశం తర్వాత విడుదల చేయబడిన ఒక పత్రికా ప్రకటనలో మొరాకోరాజు మహ్మద్ అతనిమంత్రి వర్గం ఫ్రెంచి సైన్యాలు మొరాకో భూభాగంనుండి వెంటనే నిష్క్రమించాలని కోరుతున్నాయని కాపు నవెంటనే ఖాళీచేయాలని పరోక్షికి తెలుపబడినదని పేర్కొనబడినది.

మలేరియా నిర్మూలన వారోత్సవాలు

రాష్ట్రపతి సందేశం

న్యూఢిల్లీ, జూన్ 25

మలేరియా నిర్మూలన కార్యక్రమాల ప్రచారం నిమిత్తం ఈ వారం దేశవ్యాప్తంగా నిర్వహించబడుతున్న వారోత్సవాలకు రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ క్రింది సందేశం పంపారు:—

"ప్రజల ఆరోగ్యాన్నేగాక, ప్రజల ఆర్థిక పరిస్థితులనుకూడా తారుమారు చేస్తున్న మలేరియావ్యాధిని నివారించడానికీ, అదుపులో పెట్టడానికీ అయిదేళ్ళ క్రితం మనం జాతీయ కార్యక్రమాన్ని ప్రారంభించాము. మలేరియా నివారణ కార్యక్రమాలు ఉత్తమ ఫలితాల నివ్వడంతో యిప్పుడు మరింత విస్తృత ప్రాతిపదికపైన మలేరియా నిర్మూలన జాతీయ కార్యక్రమం ప్రవేశ పెట్టబడింది. ఇది మనకెంతో ఆనంద కారణం.

"మలేరియా నివారణ కార్యక్రమం జయప్రదం కావడానికి దోహదం చేసిన కార్యకర్తలకు యీసందర్భంలో నా అభినందనలు తెలియజేస్తున్నాను. అత్యంత జాతీయ ప్రాముఖ్యంగల మలేరియా నిర్మూలన మహాత్కృషిలో పాల్గొంటున్న వారందరికీ నా శుభాకాంక్షలు."

పంటచేలను నాశనంచేసే ఎలుకలు

నిర్మూలనకు ప్రభుత్వ కృషి

న్యూఢిల్లీ, జూన్ 25

పంటచేలను నాశనం చేస్తున్న ఎలుకలను నాశనం చేయడానికి అస్సాం ప్రభుత్వం భారత ప్రభుత్వ సహకారంతో తీవ్రమైన కృషి జరుపుతుంది. ఇందుకుగాను 16,260 రూపాయల వ్యయంతో ఒక పథకం మంజూరు చేయబడింది. ఎలుకల పీడ ఎక్కువగా వున్న ప్రాంతాలలో పర్యటించి, ప్రజలు యిందుకు సహాయపడాలని కోరడానికి, ఎలుకల విధ్వంసక కార్యక్రమాన్ని కొనసాగించడానికి 8 దళాలు ఏర్పాటు చేయబడ్డాయి. ఇందులో ఆరు దళాలను అస్సాం ప్రభుత్వం, 2 దళాలను భారత ప్రభుత్వం చెలకొల్పింది. గౌహతీలోని కేంద్ర ప్రభుత్వ మొక్కల రక్షణ కేంద్రం 1600 పౌనుల జింకు ఫాస్ఫైడు (ఎలుకల సంహారక ఔషధం) నిలవ చేయబడింది.

రైల్వేలలో సమర్థతకు షీల్డుల బహూకరణ

ప్రతిపాదనను రైల్వే అధికారులు పరిశీలిస్తున్న వైనం

న్యూఢిల్లీ, జూన్ 25

ప్యాసింజర్ మరియు గూడ్సు ట్రాన్సు పోర్టేషన్ విషయమై ప్రతి రైల్వేలోనూ ఉత్తమమైన వారికి అప్పుడప్పుడు "సమర్థతా షీల్డులు" యిచ్చే ప్రతిపాదనను రైల్వే అధికారులు పరిశీలిస్తున్నారు.

ప్రతిజోనల్ రైల్వేకు ప్రత్యేక 'సమర్థతా షీల్డు'ల్ని యివ్వడానికి యీపథకం సంకల్పిస్తున్నది.

రైల్వేబ

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్ర బ్రాంచి సమావేశం

డాక్టర్ రంగాచారి ప్రసంగం

(మా-వి)

ఖమ్మం, జూన్ 25

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ బ్రాంచిఅధ్యక్షులు శ్రీ రంగాచారిగారు ఖమ్మం విచ్చేసిన సందర్భంలో 22-6-58 తేదీన జిల్లా మెడికల్ ఆఫీసర్ గారి అధ్యక్షతన ఇండియన్ అసోసియేషన్ సమావేశం జరిగింది. కార్యదర్శి డాక్టర్ శ్రీ యలమంచిలి రాధాకృష్ణమూర్తిగారు రంగాచారిగారిని పరిచయంచేస్తూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ యొక్క ఆవశ్యకతను గురించి ఉపన్యసిస్తూ తోటి మెడికల్ సోదరులంతా సభ్యత్వము స్వీకరించి ప్రతి నెలా ఏర్పాటుచేసే సమావేశములకుహాజరై కొన్నిప్రత్యేక కేసుల విషయమై పరీక్షచేసి చర్యలకు తావివ్వవలసిందిగా కోరారు.

డాక్టర్ రంగాచారిగారు మాట్లాడుతూ యిలా అన్నారు: ఈ నాడు మన దేశములో 75000 మందిడాక్టర్లున్నారు; కాని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులుగా 25000 మంది మాత్రమేచేరారు. మిగతా వారుకూడా సభ్యత్వాన్ని స్వీకరించి సంస్థను పటిష్ఠవంతం చేయవలసిందిగా కోరారు. ఈ నాడు అనేక మంది బాలురు, బాలికలు మెడిసన్ చదవాలని కుతూహల పడుతున్నారు. కాని వీరికి సరైన పద్ధతిలో విద్యాభ్యాసం చేయడానికి అవసరమైన ప్రయత్నాలు జరగడంలేదు. ప్రభుత్వంకూడా ఈవిషయంలో యథార్థంగా శ్రద్ధతీసుకోవడంలేదు. ఈవిధంగా విద్యార్థులు వైద్య విజ్ఞానలుప్తులు కావడమే కాకుండా క్రమంగా విద్యాస్థాయికూడా తగ్గుతున్నట్టుగా తాము అభిప్రాయపడుతున్నామన్నారు. ఆయుర్వేదము, యునాని, హోమియోపతిక్, ఎల్లోపతిక్ మొదలైన వైద్యవిధానాలనేకం ఉన్నవి. ఈ విధాలన్నింటిని కలిపి శిక్షణనిచ్చే కళాశాలల ప్రయత్నంనిష్ప్రయోజకంగా ప్రమాదకరమని చెప్పడానికి సందేహంలేదు. ఇందు మూలంగా నేను ఆయుర్వేదానికిగానీ, మరే విధమైన వైద్యవిధానాలకు వ్యతిరేకినని చెప్పడంలేదు. ఆయా వైద్యవిధానాలు వేర్వేరుగా వేటికవేవృద్ధి పొందవలసినదే కాని ఒక దానితో మరొకటి జత పరుచడం మంచిదికాదని చెబుతూ ఉదాహరణగా "రాధాభాయి" పళనీత్కర్ కళాశాలను పేర్కొని యిటువంటి కళాశాలలను ప్రభుత్వం యే విధంగా ప్రోత్సహిస్తున్నదో అర్థం కావడంలేదని దీనికంతటికీ యిటువంటి విషయాలు సమస్యగా వచ్చినప్పుడు ప్రభుత్వంవారు ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌వంటి సంస్థలను సంప్రదించక పోవడం సాంకేతిక నిపుణుల అభిప్రాయమును స్వీకరించకపోవడమే కారణంగా కనిపిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం మాత్రం ఈ విషయంలో కొంత శ్రద్ధ వహిస్తున్నదన్నారు. పైవ పేర్కొన్న కళాశాల విద్యార్థుల భవిష్యత్తును తలుచుకొన్నప్పుడు కొంత బాధాకరంగా వుందని అన్నారు. ఈనాడు యెక్కడచూసినా పెద్దపెట్టున వైద్య కళాశాలల ప్రారంభం జరుగుతుందనీ, మన ఆంధ్రప్రదేశ్‌లోనే, కాకినాడలో, వరంగల్‌లో తిరుపతిలో ప్రారంభించడానికి ప్రయత్నాలు జరుగుతున్నవనీ, అయితే కావలసిన పరికరాలలోటు, అధ్యాపకులలోటు కావలసినంతగా వుందనీ అన్నారు. యిదివరకే స్థాపించిన కళాశాలల సంగతే అధ్వాన్నంగా వుంటే కొత్తగా కళాశాలలను ప్రభుత్వంవారు స్థాపించడంలో అర్థం రాజకీయ వేత్తను కాకపోవడం మూలాన తెలుసుకోలేక పోతున్నానన్నారు. ఈ స్థితి చక్కబడనిదే వైద్యస్థాయి పెరగదని అన్నారు.

ఈనాడు అనుపత్రులలో డాక్టర్లు లేక, నర్సులు లేక, రోగులు అనేక అవస్థలకు గురి అవుతున్నారనీ, ఉదాహరణకు ఏలూరులో 450 మంచాలుంటే ముగ్గురు డాక్టర్లు మాత్రమే వున్నారనీ, హైద్రాబాదులోని "కేన్సరు" ఆస్పత్రి, బొంబాయిలోని తాజ్ మహల్ అంత అందంగా కట్టబడిన ఆస్పత్రులలో యిప్పటికీ అక్కడ పనిచేసేవారు చాలా తక్కువగా వున్నారనీ, ఇలా డబ్బును వృథాగా కట్టడాలకోసరం ఖర్చుపెట్టినంత మాత్రాన వచ్చే లాభం యేమీలేదనీ, ఈ విషయంలో ప్రభుత్వంవారు ఇతోధికమైన శ్రద్ధను చూపెట్టాలని కోరుతూ, ఆ ప్రభుత్వం మనదనీ, వారితో మనకు యెట్టివి భేదాభిప్రాయాలు లేవనీ, అయితే మన భావాలు యేమిటో ప్రభుత్వంవారికి తెలుపవలసి వున్నదనీ, వైద్య విధానముల విషయమై ప్రభుత్వం పొరబడితే సరిదిద్దవలసిన బాధ్యత మనమీద వున్నదని చెప్పారు.

దేనికైనా ఒంటిగావుంటే ప్రయోజనంలేదనీ, మనమంతా ఒకటైనప్పుడు తప్పక ప్రభుత్వ విధానాలలో మన భావం ప్రతిఫలింప జేయగలమనీ, దానికిగాను ప్రతిఒక్కరూ ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌లో సభ్యులుగా చేరవలసినదని కోరారు. వైద్యము అంతర్జాతీయ సమస్య అని ఈ విషయంలో ఇది నాస్వంత అభిప్రాయమని చెప్పుకోగలదేదీ లేదనీ జపాన్‌లోనో అమెరికాలోనో యేదో ఒక మందు కనిపెడితే అమందును వాడుకునే హక్కు ప్రపంచమంతటిదీ కాగలదనీ, ఆయుర్వేద వైద్యులుకూడా అలాంటి దేదైనా కనిపెడితే ప్రపంచ ప్రమాణము నందుకోవాలిగాని మన పూర్వుల ఆయుర్వేదాన్ని మనమే గౌరవించాలి, మనమే వాడుకోవాలి అనే అభిప్రాయం వుండకూడదని అన్నారు. బ్లాకులలో 'ప్రైమరీ హెల్తు సెంటర్లు' పేరుకుతగినట్టుగా పనిచేయడం లేదనీ, దీనికి కూడా పరికరముల లోటే కారణమని చెప్పారు.

వైద్య ప్రమాణం పెరగాలంటే, మన భావాలకు విలువను సంపాయించాలంటే మనలో ఐకమత్యం, సోదరభావం, నీవాభావం కలిగి అనేక కేసుల విషయమై ఒకరి భావములు మరొకరు ఇలా చెప్పుకోవాలనీ, ఇలాంటి ఉద్దేశ్యంతోనే ఏర్పడిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్‌లో సభ్యులై పటిష్ఠతను చేకూర్చాలనీ అన్నారు.

తదుపరి డాక్టరు శ్రీ ఎన్. వి. సీతారామారావుగారు చేతివ్రేళ్ళకు సంబంధించిన కొన్ని జబ్బుల విషయం చర్చించారు. అనంతరం కార్యదర్శి కృతజ్ఞతాభివందనాలతో సమావేశం సమాప్తమైంది.

జూదరుల అరెస్టు

ఖమ్మం, జూన్ 23

21-6-58 తేదీన రాత్రి 9 గంటలకు స్థానిక సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ కె. వెంకటేశ్వరరావుగారు, ఇటీవల ఖమ్మంలో కొంతకాలం క్రింద స్థాపించబడిన "ఆంధ్రప్రదేశ్ సోషల్ అండ్ కల్చరల్ క్లబ్బు" మీద దాడిచేసి అక్కడ జూదమాడుతూ వున్న ఐదుగురు వ్యక్తుల్ని అరెస్టు చేశారు. ఇంకా వాళ్ళదగ్గర నుండి మొత్తం 481-62॥ లు ఆరు టిట్లు పేకటెట్లు, ఇంకాకొన్ని "ప్లాస్టిక్ కాయిన్సు" స్వాధీనం చేసుకొన్నారు. కేసు విచారణలో వున్నది.

4 వ సంయుక్త వారము

నేడే చూడండి

శ్రీరాజరాజేశ్వరి పిక్చర్స్ వారి

సమర్పణ లౌకిక చిత్రం

శ్రీకృష్ణమాయ

(నారద సంసారం)

నాగేశ్వరరావు, రఘురామయ్య, ఏ.వి.సుబ్బారావు, జమున, మాలతి, సూర్యకళ, గౌరీకాంతం తదితరులు.

కమల్ & అజంతా

హైద్రాబాద్. సికింద్రాబాద్.

మరియు రామా టాకీస్ - వరంగల్,

Trupix) ఫ్రమియా రిలీజ్.

నేడు ఆఖరి రోజు.

శ్రీసాయి ఆర్ట్ పిక్చర్స్ వారి

* వీరప్రతాప్ *

తారాగణం: శివాజీగణేశన్ - పద్మిని - కన్నాంబ - నంబియార్ తంగవేలు - రాగిణి - పాలన్.

రహత్ మహల్ - ముషీరాబాద్.

మరియు, రాజరాజేశ్వరి - వరంగల్. రంజిత్ - రాయ్‌చూర్.

Trupix నవయుగ రిలీజ్.

నేటిరాత్రి నేటిరాత్రి

శ్రీ శక్తి ఫిల్మ్స్ సమర్పించు

* హౌరా బ్రిడ్జి

నటవర్గము: - అశోక్‌కుమార్ - మధుబాల - కె. ఎన్. సింగ్ - సుందర్ కమ్మో, మదన్‌పురి, క్రిష్ణకాంత్, ఓంప్రకాష్.

నిర్మాత-దర్శకుడు :- శక్తి సామంత్.

సంగీతం :- ఓ. పి. నయ్యర్.

ప్యారడైజ్ రాయల్

సికింద్రాబాద్. హైద్రాబాద్.

ప్రత్యేక ఆకర్షణ.

రెండు థియేటరులయందు బ్రిడ్ పండుగ సందర్భమున శని, ఆదివారములు "దర్బార్-ఇ-మదీనా" రీల్స్ చూపబడును.

(Trupix) జగత్ పిక్చర్స్ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి

కీ॥ శే॥ అమియాచక్రవర్తి సమర్పించు

* కట్ పుత్లి *

నటవర్గము:- వైజయంతిమాల, బాలరాజ్ సహాని, కమలాలక్ష్మణ్, జవహర్ కౌల్, షీలాకాశ్మీరి మరియు ఆగ.

సంగీతం: శంకర్ జైకిషన్.

ప్యాలెస్ & రాజేశ్వర్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

ప్యాలెస్‌లో నేడు సా॥ 3-30 కు మ్యాటిని.

ప్యాలెస్‌లో ఈవ్ సందర్భమున శని, ఆదివారములుమధ్యాహ్నం 12-30 గం॥ ప్రత్యేక ఆటలు

మరియు: ప్రకాష్ - గుల్బర్గా. పిక్చర్ ప్యాలెస్ - నిజామాబాద్.

28-6-58 నుండి: లిబర్టి - నాందేడ్.

(Trupix) రూపమ్ పిక్చర్స్ రిలీజ్.

రేడియో

హైద్రాబాద్

కేంద్ర 1[illegible]4 మీటర్లు (840 కిలోసైకిళ్లు)

శుక్రవారం, జూన్ 27

ఉ॥ 6-50 సుప్రభాత్ (భ), 7-00 తె-వా, 7-15 పి. ఎస్. లక్ష్మి 7-45 క-వా, 8-00 ఆం-వా, హిం-వా 8-15 8-30 హిందూస్థానీ సంగీత పాఠము, 8-45 లలిత గీతాలు సంగీతము (భ), 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 భజన్, గీత్ (భ), 12-50 మ-వా, 1-00 శ్రీ సంసార్ (ఉర్దూ) 1-45 వాద్య సంగీత్ (ఎ. భ), 1-50 తె-వా, 2-00 సుగమ్ సంగీతము (భ), 2-10 ఉ-వా, 2-20 సుగమ్ సంగీత్ (భ), 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామ స్థుల కార్యక్రమము, 7-50 ఈమని శంకరశాస్త్రి. వీణ (మద్రాస్ నుండి రిలే) 9-00 ఆం-వా, 9-15 అదృష్ట దేవత రూపకము రచన: పంతుల శ్రీరామచంద్రయ్య 9-30 గీతావళి (హైద్రాబాద్ నుండి రిలే), 9-50 టి. ఎల్. ప్రసూనాంబ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీటర్లు (840 కిలోసైకిళ్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ (భ), 6-35 ప్రసార తరంగిణి, 6-40 భక్తిరంజని (ఎ-భ), 7-00 తె-వా, 7-15 టి. ఎల్. ప్రసూనాంబ 9-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 1-00 సుగమసంగీతము(ఎ-భ), 1-30 శాస్త్రీయ వాద్య సంగీత్ (భ), 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామ స్థుల కార్యక్రమము, 7-50 ఈమని శంకరశాస్త్రి. వీణ (మద్రాస్ నుండి రిలే) 9-00 ఆం-వా, 9-15 అదృష్ట దేవత రూపకము రచన: పంతుల శ్రీరామచంద్రయ్య 9-30 గీతావళి (హైద్రాబాద్ నుండి రిలే), 9-50 టి. ఎల్. ప్రసూనాంబ 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్లానింగ్ మంత్రి పర్యటన

హైద్రాబాద్, జూన్ 25

ప్లానింగ్, అభివృద్ధిశాఖామాత్యులు శ్రీ వి. బి. రాజుగారు జూన్ 27 వ తేదీ ఉదయం 6-55గంటలకు రైలులో బయలుదేరి కర్నూలు వెళ్లారు. తిరిగి వారు 28 వ తేదీ రాత్రి 8-09 గంటలకు నగరానికి వస్తారు

నేటి మార్కెట్ ధరలు

గుబ్బా బుచ్చయ్యగారి వెంకటేశం కమీషన్ ఏజంటు

టెలిఫోన్ నెం. 4041

హైద్రాబాదు, జూన్ 25

120-శేర్లు. వల్లా ఒక్కంటికి

దొడ్డుబియ్యం	48-0-0	52-0-0
నెంబర్లు కొ॥	56-0-0	60-0-0
సాంబర్లు కొ॥	66-0-0	69-0-0
మాకులు	88-0-0	88-0-0
వరంగల్ సాం॥ కొ॥	68-0-0	72-0-0
కందులు పెద్దవి		55-8-0
కందులు చిన్నవి	48-10-0	50-0-0
మినుములు	54-4-0	55-0-0
సెనగలు	44-8-0	45-8-0
వెల్లం	42-0-0	48-8-0
పెసర్లు కొత్తవి	68-0-0	71-0-0
తెల్లజొన్నలు	88-0-0	42-0-0
పచ్చ జొన్నలు		
ఎరపాయలు	180-0-0	210-0-0
వనుపు	58-0-0	60-0-0
పుల్లిగడ్డ కొ॥	17-0-0	29-0-0
చింతపండు కొ॥	48-0-0	60-0-0
తెల్లనువ్వులు	100-0-0	110-0-0
బోధన్ శక్కర	(సం॥18)	107-0-0
పెద్దకందిపప్పు	68-0-0	72-0-0
చిన్నకందిపప్పు	64-0-0	65-0-0
సెనగపప్పు	55-0-0	56-0-0
పెసరపప్పు	87-0-0	90-0-0
మినుపప్పు	72-0-0	74-0-0
లంకపిండి		55-8-0
ఆముదాలు		64-4-0

12 శేర్ల మణుగు

ఆల్లం	5-8-0	6-0-0
మెట్లిగడ్డ	5-8-0	9-0-0
వల్లు నూనె		15-14-0
ఆలుగడ్డలు	5-14-0	6-0-0

ఈప్రకారము యీరోజు అయిన ధరలు వ్రాయించినాము. గిట్టిన సరుకులు పంపవచ్చును. తెప్పించుకోవచ్చును.

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య దుకాణం.

సిద్దంబర్ బజారు, ఫోన్: 4890.

హైద్రాబాద్, జూన్ 25

బంగారం	107-0-0
అశోకచీపు	107-8-0
సవరనులు	71-0-0
వెండి తు. 100కి	182-0-0
చిల్లర వెండి	1-14-0

మలేరియా నిర్మూలనకు ప్రజా సహకారం అవసరం

కేంద్ర ఆరోగ్య మంత్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జూన్ 25

ఈ వారం దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయబడిన మలేరియా నిర్మూలన ప్రచార సప్తాహం సందర్భంలో కేంద్ర ఆరోగ్య మంత్రి శ్రీ డి. పి. కర్మార్కర్ ఈ సందేశాన్ని జారీచేశారు:-

"అనాదినుంచి దేశాన్ని ఎదుర్కొంటున్న ప్రజారోగ్య సమస్యలలో మలేరియా అగ్రగణ్యమైనది. అందువల్ల ప్రథమ ప్రణాళికలో మలేరియా నివారణకు అత్యంత ప్రాముఖ్యం యివ్వబడింది. 1958 ఏప్రిల్‌లో జాతీయ మలేరియా నిరోధక కార్యక్రమం ప్రారంభించబడింది. ఈ కార్యక్రమం త్వరితంగా పురోగమించింది 1956-57 వ సంవత్సరాంతానికి సుమారు 15 కోట్ల మంది ప్రజలకు మలేరియానుండి రక్షణ కల్పించబడింది. దేశంలో ఈ వ్యాధి వ్యాప్తి చాలవరకు తగ్గిపోయింది

కొద్ది సంవత్సరాల క్రితం మలేరియాను నిర్మూలించాలన్న ఆశ పేరాశగా కన్పించేది. అట్టిది ఇప్పుడు ఈ కార్యక్రమం ఆచరణ సాధ్యమైంది.

మలేరియాను నిర్మూలించాలంటే ప్రజా సహకారం ఎంతైనా అవసరం. అందుకే మలేరియా నిర్మూలన ప్రచార సప్తాహాన్ని ఏర్పాటుచేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తోడ్పడుతున్నందుకు అమెరికాసాంకేతిక సహాయ సంస్థకు ప్రపంచ ఆరోగ్య సంస్థకు కృతజ్ఞత తెలుపగోరుతున్నాను. ఆరోగ్య రంగంలో అంతర్జాతీయ సహకారానికి మలేరియా నిర్మూలన కార్యక్రమాలే తార్కాణం, ప్రస్తుత తరం యొక్క భావి తరాల యొక్క శ్రేయస్సుకు దోహదంచేసే ఈజాతీయ కార్యక్రమంలో, మన దేశీయులంతా హృదయ పూర్వకంగా తోడ్పడగలరని విశ్వసిస్తున్నాను".

జాతీయ ప్రాముఖ్యంగల ప్రాంతాలు

విద్యార్థుల పర్యటనకు భారత ప్రభుత్వ గ్రాంటు

న్యూఢిల్లీ, జూన్ 25

చారిత్రక ప్రాముఖ్యంగల ప్రాంతాలనూ, సాంస్కృతిక కేంద్రాలనూ, భారీ దేశాభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుగుతున్న ప్రాంతాలనూ సందర్శించగోరే విద్యార్థులకు కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ మరింత ఎక్కువ మొత్తాన్ని గ్రాంటుగా మంజూరు చేయ నిర్ణయించింది

మూడవ తరగతి రైలు ప్రయాణం లేదా బస్సు ప్రయాణం- వీటి కయ్యే ఖర్చులలో నూరింట 75 వంతుల భాగాన్ని భారత ప్రభుత్వం విద్యార్థులకు ఇంతవరకూ గ్రాంటుగా ఇస్తోంది. విద్యార్థుల ఆర్థిక పరిస్థితినీ, పైగా పర్యటనలవల్ల విద్యార్థులకు కలుగబోయే ఆత్మ వికాసాన్ని దృష్టిలో పెట్టుకుని భారత ప్రభుత్వం ఆ ఖర్చును పూర్తిగా భరించాలని ఇప్పుడు నిర్ణయించింది.

ఈ పథకం క్రింద 32 గురు సభ్యులకు మించని విద్యార్థి బృందాలకూ (విద్యార్థుల వయస్సు 15-24 ఏళ్ళ మధ్య ఉండాలి) ముగ్గురు అధ్యాపకులకూ దేశంలో జరిపే పర్యటనలకు గ్రాంటు లివ్వబడతాయి.

ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలనూ, నిర్ణీత దరఖాస్తు ఫారాలనూ కోరింది చిరునామాకు వ్రాసి ఉచితంగా తెప్పించుకోవచ్చును.

"వ్యాయామ విద్య, విశోధన సౌకర్య విభాగం, (సెక్షను సి ఇ 3) కేంద్ర విద్యామంత్రిత్వశాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ."

దేశంలోని విద్యాసంస్థలు యీ సౌకర్యాన్ని పూర్తిగా వినియోగించుకోగలవని ఆశించబడుతోంది.

రిండర్ పెస్ట్ వ్యాధి నిర్మూలనోద్యమం

హైద్రాబాద్, జూన్ 25

కృష్ణానదికి ఉత్తరంగాగల 8 జిల్లాలలో రిండర్ పెస్టు నిర్మూలనోద్యమం మేనెలలో బాగా కొనసాగించబడింది. ఈ పథకంక్రిందగల ప్రత్యేక సిబ్బంది యీనెలలో 1,55,501 పశువులను గురించి వ్యాధినిరోధక చర్యలు గైకొన్నారు. దీనితోకలిసి యింతవరకు మొత్తం 30,71,686పశువులకుటీకాలు వేయబడినవి 1956 సం. పు. పశువుల లెక్కలనుబట్టి యీ జిల్లాలలో మొత్తం 62 లక్షల పశువులున్నవి. మొత్తం మీద యీజాతీయ కార్యక్రమానికి తగిన ప్రోత్సాహం లభిస్తున్నది. అక్కడక్కడ కొందరు రైతులు, తమ పశువులన్నింటికీ టీకాలు వేయవద్దనివహాకారణాలు తెప్పినప్పటికీ వారిని సులభంగా ఒప్పించటం జరిగింది. ఈటీకాల వల్ల కలిగిన తంతంవరకు పశువులకు వ్యాధిపోకదనితెప్పిన మిరట వారు సులువుగా అంగీకరించారు.

ఎటువంటి నొప్పులైనా బాధలైనా సరే, తగ్గాలంటే

అమృతాంజనము వాడండి

అమృతాంజన్ లిమిటెడ్
మద్రాసు-4
బొంబాయి-1 — కలకత్తా-1

హాని ఏమాత్రము కలిగించదు

EVEREST

AL 58-5 TL

ముఖ్యమంత్రి పర్యటన

హైద్రాబాద్, జూన్ 25

ముఖ్యమంత్రి శ్రీ ఎన్ సంజీవరెడ్డి గారు జూన్ 28 వ తేదీ రాత్రి 8-30 గంటలకు కారులోబయలుదేరి వరంగల్లు వెళ్తారు. అక్కడినుండి వెళ్ళి పిర్యూర్ కాగజ్‌నగర్ సందర్శించి తిరిగి 30 వ తేదీ ఉదయం 8-30 గంటలకు హైద్రాబాద్ చేరారు.

హైద్రాబాద్ పిలుపు

(హైద్రాబాదులో ఒక గోబ అదనము మరియు వేళల మార్పును గమనించండి.)

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి ప్రపంచ ప్రఖ్యాత ఔషధము.

"నవరత్నకల్ప"

కనిపెట్టినవారు

తిరుగు ప్రయాణములో హైద్రాబాదు నందు ప్రతినెల 27 వ తేదీన సా॥ 4-0 నుండి 7-30 వరకు.

28 తేది ఉ॥ 7-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు.

తాజ్‌మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడ్.

(ఫోన్: 5591) నందు)

కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమం తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

"నవరత్నకల్ప" వాడండి.

రవలు, రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము, నీలమణివైరా నవరత్నములతో తయారు చేయబడినది.

సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే దివ్యౌషధము.

వివరములకొరకు సంప్రదించండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)



GANESH * GANESH * GANESH * GANESH * GANESH

REMEMBER

GANESH MEDICAL HALL

GENUINE & FRESH MEDICINES

Suppliers to the Govt. Departments

SULTAN BAZAR HYDERABAD A.P.

Phone: 5440
Grams "CHEMISTS"

వసిబిడ్డలను చదివించుటకు పాఠము

అ ఆ ఇ ఈ

వసిబిడ్డలు చాలా బలహీనులు మరియు పుష్టించిన వారగుటచే వారిని కాపాడుట మన ప్రథమనిధి వారిలో బలమును చేకూర్చు కొనుశక్తి సామర్థ్యములు చాల ఉన్నప్పటికినూడ వారికి శక్తి నిచ్చు ఆహారము అవుషధము పోషణము సక్రమంగా సమకూర్చినచో పెరుగుచున్నటు వంటి శరీరమునకు "నోనెహాల్" అనునందును వాడించినచో పరిరక్షణనుగట్టి పడిదృఢముగా నుండి యితర ఏజబ్బునకు రానియ్యక కాపాడును.

నోనెహాల్

పాపిబిడ్డల ఆరోగ్యమును కాపాడును

నోనెహాల్ గ్రైప్ సిరప్

(నీల రంగు డబ్బలో)

పిల్లల క్రింది రోగాలతో ఉపయోగ పడును

సులబజీర్ణం ● అపచనం ● పాలుపోయడం ● విరోచనాలు ● వండ్లువచ్చుట ● యక్రతమతిత్తి ● పెరుగుట ● నిద్రలో భయపడుట ● నొప్పివచ్చుట పొల్లుకాయుట ● దహం ● క్రిమినాశన

నోనెహాల్ బేబి టూనిక్

(ఎఱ్ఱ రంగు డబ్బలో)

శరీరక దౌర్బల్యం ● బాలక్షయ ● యెముకలు మెత్తబడుట నూరియువంకర పొర్పులు లేక యెముకలమీద పొలువచ్చుట ● విగుళ్లనాయుట ● రొగానివరగా సంతర్వ దౌర్బల్యం ● గడ్డి ● జోళ్లనాపుట ● నొప్పి పన్నులు ● పసిశిశువు-నలి ●

హుందర్ దవాఖాన (రిజ్) ఢిల్లి

బ్రాంచీలు :-

[1] పత్థర్‌ఘట్టి, [2] ఆబిడ్ సర్కిల్ దగ్గర. [3] డబీర్‌పుర.
[4] వరంగల్. [5] విజయవాడ.

దివాన్‌దేవిడి వద్ద 28-6-1958 ఆదివారం
ఉ॥ 10.0 గం॥ గొప్ప వేలం

రంగూన్ టేక్‌వుడ్ దూలములు, రాట్లర్లు, ప్లాంకులు తలుపులు, కిటికీలు, ఇనుపదూలములు, గిర్డర్లు, వండల టింక్ షీట్లు, మంగుళూరు కవేలీలు, మరియు వేలాది ఇతర కట్టడపు వస్తువులు మరియు ఫర్నిచర్, కార్పెట్, డ్యూరీలు, ఎలక్ట్రిక్ పంఖాలు, సైకిళ్ళు ఉపయోగించిన ఫర్నిచర్ మరియు వేలాది ఇతర గృహాలంకరణ వస్తువులు వేలమునకు సిద్ధముగా నున్నవి.

జూన్ 28 శనివారము తనిఖీ చేసుకోవచ్చును.

జె. మూసా & సన్స్
గవర్నమెంట్ & పబ్లిక్ ఆక్షనీర్స్
ఫోన్: 5111.

నేడు 6-00, 9-30 గం॥
పద్మిని పిక్చర్స్ వారి
'బడిపంతులు'
(స్కూల్ మాస్టరు)

ప్రభాత్ & అలంకార్
హైదరాబాదు ఫోన్: 4548. సికింద్రాబాదు ఫోన్: 6230.
సావుకార్ జానకి & "విచ్చన్న"
రెండు థియేటరులయందు జూన్ 28 శనివారము రోజు 3 ఆటలకు స్టేజిపై కనుపించెదరు.
చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.
(BAHAR)

ప్రకటన

1. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రసాయన పరిశీలనాధికారి- కెమికల్ ఎగ్జామినర్ - కార్యాలయం, నారాయణగూడ, హైదరాబాదు, లో రసాయన పరిశీలనాధికారి సబ్-అసిస్టెంటు ఉద్యోగంలో చేరుటకై దరఖాస్తులు కావాలి. జీతంగా రూ. 100-8-140-10-200 స్కేల్ నిబంధనలక్రింద అనుమతింపబడిన మామూలు భత్యాలు ఇవ్వబడుతాయి.

2. పై ఉద్యోగానికి అభ్యర్థులకుండవలసిన అర్హతలు ఇవి:-

అ. గుర్తించబడిన విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్రం లేక ఫార్మసీలో పట్టభద్రులై ఉండాలి. లేక

ఆ. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్రం, ఆహారాలు, మందులు, జలాల సూక్ష్మ పరిశీలన- మైక్రోస్కోపీలో డిప్లొమాను లేక అ విశ్వవిద్యాలయంలో రసాయన శాస్త్రాన్ని, ఆహారాలు, మందులు, జలాల - సూక్ష్మ పరిశీలనతోసహా- అభిమాన విషయంగా తీసుకుని రసాయన శాస్త్రంలో పొందిన ఎం. ఎస్ సి. డిగ్రీని లేక

ఇ. ఆంధ్ర విశ్వవిద్యాలయం బి. ఎస్.- ఆనర్సు- డిగ్రీని- ఇందులో టెక్నాలజీలోని కోర్సులు- పంచదార లేక ఫార్మటికల్, ఫైన్ కెమికల్సు అభిమానవిషయాలుగా ఉండాలి- చేరిఉండాలి లేక ఆ విశ్వ విద్యాలయంలో ఫార్మటిక్సులో ఎం. ఎస్‌సి. డిగ్రీని లేక

ఈ బొంబాయి విక్టోరియా జూబ్లీ టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్‌లో ఆహారాలు, మందులు, టెక్నికల్, అప్లైడు కెమిస్ట్రీజనరల్ అనాలిసిస్ లను చదివిన పిమ్మట పొందిన ఎల్. టి. సి. డిప్లొమాను కలిగి ఉండాలి.

3. ఎక్కువ విద్యార్హతలు, పూర్వానుభవం కలవారికిముందుప్రాధాన్యం ఇవ్వబడుతుంది.

4. వయస్సు:- అభ్యర్థుల వయస్సు 18- 25 సం॥ల మధ్య ఉండాలి.

5. అభ్యర్థులు అవసరమైతే ఇంటర్వ్యూకి పైఅధికారి కార్యాలయానికి తమ స్వంత ఖర్చులపై రావాలి.

6. దరఖాస్తులు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కెమికల్ ఎగ్జామినర్, నారాయణగూడా, హైదరాబాదు, చిరునామాకి 1958 జూలై 7 వ. తేదీ దాటకుండా చేరాలి.

గమనిక:- డిపార్టుమెంటల్ ఉద్యోగులు, పై అర్హతలుగలిగి కార్యాలయానికి ప్రొమోట్ చేయబడినవారుకూడా దరఖాస్తువంపవచ్చు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కెమికల్ ఎగ్జామినర్.
హైదరాబాదు.

విజయవంతమైన 128 సంయుక్త రోజు.
బి. ఏ. యస్. ప్రొడక్షన్స్
పెంపులక్ష్మి
రీగల్ - ఖైరతాబాదు.
నేడు 2 ఆటలు: 6-15; 9-30 గం॥
(Cima) నవయుగ రిలీజ్.

నేడు మాత్రమే.
న్యూ లైట్ ఫిల్మ్స్
* చాల్ బాజ్ *
తా॥ రైరాజ్, కె. ఎన్. సింగ్, నిషి, పద్మి, డేవిడ్ భగవాన్.
అశోక్ & మనోహర్
హైదరాబాద్ సికింద్రాబాద్
(Trupix) విజయ విడుదల.

రేపు 2-30 గం॥ నుండి మహోజ్వలమైన విడుదల
చారిత్రాత్మకమైన చిత్రములలో మొదటి చిత్రము.

ఇంపైనపాటలు, సొంపైన నృత్యములతో మరపురాని మహత్తర గాథ.

వినోద ప్రొడక్షన్
* మహాదేవి *
(తెలుగు)

తా॥ సావిత్రి- ఎమ్.ఎన్. రాజన్- రామచంద్ర- వీరప్ప- మరియు మురళి-

దర్శకత్వం: సుందర్ రావు నడకర్ణి. సంగీతం: విశ్వనాథం రామమూర్తి.
పాటలు & సంభాషణలు: శ్రీశ్రీ.
ఒకే పర్యాయము:
సాగర్ & చిత్రా
హైదరాబాద్ సికింద్రాబాద్
రేపు 3 ఆటలు:- 2-30, 6-0, 9-30 గం॥
మార్కండేయ - వరంగల్. మరియు మోహన్ - నిజామాబాద్. భారత్ - కరీంనగర్.
CIMA పూర్తి విడుదల

Edited Printed and Published by N.NarothamReddy M A. for the Golkonda Publications Ltd at the GolkondaPatrika Press Hyderabad (A.P)

ఆసియా ఆర్థికాభివృద్ధి నిధినుండి 2 కోట్ల డాలర్లు

ఇండియాకు యివ్వడానికి ఒప్పందం

న్యూఢిల్లీ, జూన్ 25

అమెరికా ప్రెసిడెంట్ ఆసియా అర్థికాభివృద్ధి నిధినుండి 2కోట్ల డాలర్లను భారతదేశానికి కేటాయిస్తూ ఒక ఒప్పందంపై నేడిక్కడ సంతకాలుంచబడినవి. ఈ మొత్తం రూర్కేలా ప్రాంతంలోని ఇనుము, బొగ్గుగనుల్ని అభివృద్ధి చేయడానికి, సంబల్‌పూర్ నుండి టిటాగర్ వరకూ కొత్త రైలు మార్గం వేయడానికి, భారతదేశం నుండి జపానుకు ఇనుప రజను ఎగుమతిని అధికంచేయడానికిగాను విశాఖపట్నం రేవును అభివృద్ధి పరచడానికి ఈడబ్బు ఉపయోగించబడుతుంది.

ఈ ఋణాన్ని 8 న్నర శాతం వడ్డీతో ఋణం యిచ్చిన మూడేండ్ల నుండి 8½ అర్ధ సంవత్సర వాయిదాలలో చెల్లించాలి.

ఆసియా దేశంలో అర్థికాభివృద్ధికిగాను ఈ డబ్బు మంజూరి చేయబడుతున్నది.

మెన్యూర్ మిల్లుకు ప్రారంభోత్సవం

ఖమ్మం, జూన్ 26

అరుణా మెన్యూర్ వర్క్సుపేరిట మిల్‌కు ఇటీవల స్థానిక మునిసిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ పూరిలక్ష్మీనర్సయ్య గారు ప్రారంభోత్సవం జరిపారు. ప్రముఖులు అనేకులు ఆనాడు జరిగిన విందులో పాల్గొన్నారు. ఖమ్మంలో భారీయెత్తున పరిశ్రమను ప్రారంభించడం ఇదే ప్రథమం. మిల్ యజమాని శ్రీ యార్లగడ్డ శ్రీరాములుగారు అందరికీ వందన సమర్పణం చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము
చిట్ టెండరు నోటీసు

మహబూబ్‌నగర్ జిల్లాలో నాగర్ కర్నూలు నుండి కొల్లాపూర్ వరకు రోడ్డు నిర్మించుటకై 21-7-1958 తేదీ సాయంత్రం-3 గంటలవరకు హైదరాబాద్ ప్రధాన కార్యస్థానంగాగల మెదక్ సర్కిల్ పి. డబ్ల్యు. డి. సూపరింటెండింగ్ ఇంజనీరుగారిచే రిజిస్టరుచేయబడిన కంట్రాక్టర్లు, ప్రసిద్ధి పొందిన సంస్థలవద్దనుండి సీలువేయబడిన టెండర్లు స్వీకరించబడును.

టెండర్లు అదేరోజు సాయంత్రం 3-30 గం॥లకు తెరువబడును. టెండరుదార్ల అధికార ప్రతినిధులు హాజరగుటకు అనుమతించబడుదురు.

వ. నెం.	వివరములు.	వర్ణన.
1.	కంట్రాక్టు పద్ధతి.	పూర్తి కంట్రాక్టు.
2.	బయానా ధనం.	రు. 8,200
3.	అగ్రిమెంటు బాండు వ్రాయు సమయంలో చెల్లించవలసిన సెక్యూరిటీ ధరావత్తు.	రు. 8,200
4.	పనిపూర్తిచేయవలసిన కాలపరిమితి.	ఒకసంవత్సరం.

ప్లానులు, స్పెసిఫికేషన్లతోసహా టెండరు పత్రములు దిగువ సంతకం చేసిన అధికారి కార్యాలయమునుండి అమ్మకంపన్నుతోసహా సెట్టు 1 కి రు. 18-00లురొక్కంగాచెల్లించి 30-6-58 నుండి 18-7-58వరకుఆఫీసు పని చేయు ఏరోజునైనా పొందవచ్చును.

సం. మహమ్మద్ ఉస్మాన్,
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
మెదక్ సర్కిల్, హెడ్ క్వార్టర్సు
హైదరాబాదు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
సాంకేతిక విద్యాశాఖ

ప్రభుత్వ లలిత కళల కళాశాల, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్.

ప్రభుత్వ సాంకేతిక విద్యాశాఖ డైరెక్టరు ఆధ్వర్యంలో హైదరాబాదులో నడుస్తున్న ప్రభుత్వ లలిత కళల కళాశాలలో చేరుటకు అర్హులైన అభ్యర్థులనుంచి దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నవి. ఈ కళాశాల వేసవి సెలవుల అనంతరం మళ్లీ 11-8-58న తెరువబడింది. ఇక్కడ బాలబాలికలకు విద్యనేర్పవచ్చు. వసతి గృహ సౌకర్యాలు మాత్రం మొగపిల్లలకే ఉన్నాయి. గ్రంథాలయ సౌకర్యాలు, బాలబాలికల ఆటలకై తగు సౌకర్యాలు కూడా కల్పించబడుతాయి. ఇక్కడమంచి అర్హతలుగల సిబ్బంది ఉంది. స్టూడియో సౌకర్యాలు వున్నాయి. విద్యార్థులొక్కొక్కరిపైన వ్యక్తిగతమైన శ్రద్ధ తీసుకొనబడుతుంది. ఇవి ఇక్కడి ప్రత్యేకతలు, దరఖాస్తు ఫారాల్ని ఒక్కొక్కదానికి పావలా చొప్పున చెల్లించి ప్రిన్సిపాల్, ప్రభుత్వ లలితకళల కళాశాల, గన్‌ఫౌండ్రి, హైదరాబాదు, చిరునామానుంచి తెప్పించుకోవచ్చు. దరఖాస్తులు ప్రిన్సిపాల్‌కి 7-7-58 దాటకుండా సమర్పించబడాలి.

కోర్సు వివరాలు.	కాలం.	ప్రవేశానికవసరమైన కనీసార్హతలు.	జీతం. రు. న. పై.
1.	2.	3.	4.
లలితకళల శాఖ:			
ఎ. డ్రాయింగ్, చిత్రకళ (సర్టిఫికెట్టు కోర్సు)	మూడు సంవత్సరాలు	7వ తరగతిలో ఉత్తీర్ణులై ఉండాలి. కాని డ్రాయింగ్ వచ్చిన మెట్రిక్ లేట్లకి ముందు ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.	మొదటి 2.69 సంవత్సరం, రెం. సం॥3.06. మూ. సం॥3.95.
బి. మోడలింగు, శిల్పకళ- (సం॥ కోర్సు)	,,	,,	,,
అప్లయిడు ఆర్టుశాఖ:-			
ఎ. కమ్మర్షియల్ ఆర్టు-స.కోర్సు	,,	,,	,,
బి. అప్లయిడు డిజైను-స.కోర్సు	,,	,,	,,
3. వాస్తు శిల్పశాఖ సం॥కోర్సు	3 సంవత్సరములు	హయ్యర్ మేథమాటిక్సు అభిమాన విషయంగాగల మెట్రిక్యులేషన	[illegible]
		డ్రాయింగుపట్ల అభిరుచి వుండాలి.	3వ సం॥ 3 94
4. డ్రాయింగు, మాన్యుయల్ టీచరు శిక్షణాకోర్సు:-			
ఎ. హయ్యర్,	1 సంవత్సరం	ఆర్టు,అప్లయిడు ఆర్టు,క్రాఫ్టులో ఇంటర్మీడియేట్ సర్టిఫికెట్టు కోర్సులో కాని లేక దానితో సమానమైన పరీక్షలో కాని ఉత్తీర్ణులై ఉండాలి.	6.50
బి. లోయర్.	,,	తెలుగులో 7వ. తరగతిలో ఉత్తీర్ణులై ఉండాలి. ప్రభుత్వ సెకండ్ గ్రేడ్ (హయ్యర్) డ్రాయింగు పరీక్ష లేక తత్తుల్యమైన పరీక్షలో ఉత్తీర్ణులై ఉండాలి.	5 50

డ్రాయింగు, మాన్యుయల్ టీచరు శిక్షణాకోర్సు మినహా పై మిగిలిన అన్ని విభాగాల్లోమ డిప్లొమా, అడ్వాన్సు డిప్లొమా కోర్సులలో ప్రవేశాలు 24-4-58 తి. ఓ ఎం ఎస్. నెం. 1058 కి పూర్వం ఉన్న నిబంధనావళి ప్రకారం జరుపబడతాయి.

తలవని తలంపుగా వచ్చే విద్యార్థుల శిక్షణకైకూడా దిగువ విభాగాలలో సౌకర్యాలున్నాయి.

ఎ. చిత్రలేఖనం. బి. శిల్పం. సి. కమ్మర్షియల్ ఆర్టు, డి. కళాత్మకమైన తోలువని. ఇ. కళాత్మకమైన బుక్ బైండింగు ఎఫ్. ఛాయాచిత్రాలు. జి. నిర్మల్ పని. హెచ్. బిద్రిపని. ఐ వెండి నగిషీ పని.

ఒక్కొక్క విభాగంలోను పరిమితమైన స్థానాలు మాత్రమే ఉన్నాయి. ఇలాంటి విద్యార్థులకు హాజరయినట్టు మాత్రం సెర్టిఫికేట్లు ఇవ్వబడతాయి.

గమనిక:-

ఎ. అవసరమైనప్పుడల్లా ప్రవేశ సమయంలో ప్రిన్సిపాల్ చే డ్రాయింగు పరీక్ష జరుపబడుతుంది.
బి. అర్హులైన విద్యార్థులకు బర్సరీలు, స్కాలర్ షిప్పులు, ఫ్రీషిప్పులు అర్ధ ఫ్రీషిప్పులు ఇవ్వబడతాయి.
సి. ప్రవేశ సమయంలో ఒక్కొక్క విద్యార్థి వాస్తుశిల్ప విభాగంలో రు. 20 మిగిలిన విభాగాలలో రు. 5 డిపాజిట్టు చేయాలి.
డి. ఇతర వివరాలకి ప్రిన్సిపాల్, ప్రభుత్వ లలిత కళల కళాశాల, గన్‌ఫౌండ్రి, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్, చిరునామాకు వ్రాయవచ్చు (ఫోన్ నెం. 4809).

సం॥ (సి.వి.డి. మూర్తి)
డైరెక్టరు
సాంకేతిక విద్యాశాఖ, హైదరాబాద్-దక్కన్.

సెంట్రల్ రైల్వే

రైల్వే డాక్యుమెంట్లు అదృశ్యము

ఈ క్రింది డాక్యుమెంట్లు ఆయా స్టేషనులలో పోయినట్లు, దొరుకనట్లు రిపోర్టు చేయబడినది. తావున పైవాటి దురుపయోగము జరుగకుండా ప్రజలు హెచ్చరించబడుచున్నారు.

(1) వాడిబందర్ -: లోకల్ "టు పే" కన్‌సైన్‌మెంట్ బుక్ నెంబర్లు 8225/1 నుంచి 8225/100 పర్యంతము కొరకయిన ఇన్‌వాయిస్ మరియు రసీదునుంచి నెం. 8225/44 ఫోలియో యొక్క అన్ని ఫాయిల్స్.
(2) విశల్ వాడి -: లోకల్ "పెయిడ్" కన్‌సైన్‌మెంటు బుక్ నెం. 8979కొరకయిన ఇన్‌వాయిస్ మరియు రసీదు నుంచి ఫోలియో నెం. 8979/100 యొక్క ఒకఫాయిల్, లోకల్ "టు పే" కన్‌సైన్‌మెంటు బుక్ నెం. 197 కొరకయిన ఇన్‌వాయిస్ మరియు రసీదునుండి ఫోలియో నెం. 197/100 యొక్క ఇన్‌వాయిస్ ఫాయిల్.
(3) బినా -: లోకల్ ఎక్సెస్ ఫేర్ రసీదు బుక్కు నెం. 6695 పూర్తిగుర్తు.
(4) ఐనిట్రాన్ షిప్ యార్డు -: గార్డు యొక్క సర్టిఫికేట్ బుక్ నెం. 8132 నుండి ఫోలియో నెంబర్లు 82 నుండి 50వరకుగల ఉపయోగించబడనిఫాయిల్.
(5) భూసావల్ -: ఫారిన్ ఎక్సెస్ ఫేర్ రసీదుబుక్ నెం. 6941 ఫోలియో నెంబర్లు 14 నుంచి 25 వరకు చెందిన ఉపయోగింపబడని ట్రిప్లికేటు ఫాయిల్; గార్డు సర్టిఫికెటు బుక్ నెం. 293 నుంచి ఫోలియో నెంబర్లు 21 నుంచి 50 వరకు గల ఉపయోగించబడని ఫాయిల్.

ప్రకటన

ప్రజలకు తెలియచేయునది నా అల్లుడు కుంటముక్కల శ్రీ రామారావు, నా కూతురు ను 8-5-58 న చిలకుర్తికి తీసుకుని పోయెను. పోవునపుడు నా కూతురు పూర్ణారోగ్యముగా నున్నది. తరువాత 1-6-58 తేదీ ఉదయం 10 గంటలకు చనిపోయినట్లు తెలిగ్రాము వచ్చినది. వెంటనే మేము వెళ్ళునప్పటికి దహన సంస్కారములు పూర్తియగుటచే శవమునైనను మేము చూడలేదు. హైదరాబాద్ హాస్పిటలులో 7 దినములుంచియు 30 మైళ్లు దూరమున గల భువనగిరిలో నున్న మాకు తెలియపరచక, చనిపోయిన మరునాడు తెలియపరచుట విపరీతమైన సంగతి. ఈ విధంగా ఒంటరిగా హాస్పిటల్ లో చనిపోవుట చాలా దురూహ్యమైన విషయము.

ఇట్లు
తెలిదేవర సీతమ్మ.
ఫోనగిరి.

పాకిస్తాను కాలువలకు నీటి సరఫరా

యథార్థ పరిస్థితిని వివరిస్తూ భారత ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 25

హుస్సేనీవాలా స్లూయీముకి ఇప్లాం హెడ్‌వర్క్సులనుంచి ప్రారంభమైన కొన్ని కాలువలలో నీరులేదనీ, భారతదేశం యీ నీటిని నిలిపివేసిందనీ, ఢిల్లీలోని పాకిస్తాన్ హైకమీషనరు 1958 జూన్ 15న చేసిన ప్రకటన సత్యదూరమైనదని భారత ప్రభుత్వ ఇరిగేషను, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ నేడొక పత్రికాప్రకటన చేసింది.

తూర్పు ప్రాంతపు నదులనుంచి భారతదేశం తనకోటానుమించి నీళ్లను వాడుకోలేదనీ ఆ నదులలో యీసంవత్సరం నీరు తక్కువగా వుండడమే పాకిస్తాన్ కాలువలలో నీరు తగ్గిపోవడానికి కారణమనీ ఈప్రకటనలో స్పష్టం చేయబడింది.

ఉభయ దేశాలకు చెందిన స్పెషలు కమిషనర్లు జూన్ 22వ తేదీన వాఘా సరిహద్దువద్ద సమావేశ మౌతున్నారనీ ఈప్రకటనలో పేర్కొనబడింది.

మహిళా ఆర్గనైజర్ల శిక్షణ శిబిరం

జూలై 2 నుండి 10 రోజుల పాటు నిర్వహించబడునని ప్రకటన

హైదరాబాద్, జూన్ 25

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు మహిళా విభాగ కన్వీనర్ శ్రీమతి కమలా సంజీవరావు యిలా వ్రాస్తున్నారు:

"హైదరాబాద్ వస్తున్న శ్రీమతి ఇందిరాగాంధీకి వీలుగా మహిళా ఆర్గనైజర్ల శిక్షణ శిబిరం వాయిదావేయబడింది. ఇప్పుడది జూలై 2 నుండి 10 రోజులపాటు నడుపబడుతుంది. శిక్షణల్ని పంపడానికి యివ్వటికేపర్మిట్లు దేసిన జిల్లా కాంగ్రెసు కమిటీలు ఈ మార్పును గమనించి శిక్షణలు జూలై 1న హైదరాబాదు వచ్చి పి. సి. సి. కార్యాలయానికి తెలుపాలనికోరబడుతున్నారు."

రేపే బ్రహ్మాండమైన విడుదల
సిప్పి ఫిల్మ్స్
* 12,O'CLOCK *

తా॥ గురుదత్, వహీదా రెహిమాన్, శశికళ, రహమాన్, టమ్-టమ్. హెలెన్, మరియు జానీవాకర్.

సంగీతం:- ఓ. పి. నాయ్యర్

అశోక్- హైదరాబాద్ & మనోహర్- సికింద్రాబాద్
శుక్ర, శని, ఆదివారము 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30 గం॥
శుక్ర, శని, ఆదివారములు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
అశోక్‌లో సోమవారము నుండి గురువారము వరకు సా॥ 3-30 గం॥ ప్రత్యేక మ్యాటిని.

గమనిక:- అశోక్ టాకీసులో బక్రీద్ పండుగ సందర్భమున శుక్ర, శని, ఆదివారములు మధ్యాహ్నం 12-30 గం॥ లకు ప్రత్యేక ఆట.

(Trupix) విజయ విడుదల.